జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 7 సంచిక 77 | హైదరాబాద్, జూన్ 02 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

GOVERNMENT OF TELANGANA

# ప్రగతి రతనాల వీణ

## ...పదేండ్ల నా తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర అవతరణ
దశాబ్ది ఉత్సవాలు
2014 - 2023

అస్తిత్వం కోసం ఒక జాతి కన్న కల
అలుపెరుగని దశాబ్దాల పోరాటం
అవిశ్రాంత ఆకాంక్షలే ఆయుధం
ఫలితం స్వరాష్ట్ర సాకారం!

అభివృద్ధి కోసం నిరంతర ఆరాటం
సకల జనుల సంక్షేమ సమాహారం
వ్యవసాయ వేదం.. కష్ట జీవుల స్వేదం
ఫలితం తెలంగాణ పురోగమనం!





జమ్మిచెట్టు ఆకులంత
'బంగారం'.. తెలంగాణ!
సమ్మక్కకు నిలువెత్తు
'బంగారం'.. తెలంగాణ!
నికార్సైన ప్రేమల నిలువెత్తు
'బంగారం'.. తెలంగాణ!
ఇది కట్ల పువ్వు..
ఇది ఊట చెలిమె..
సంతోషం వాకిట్ల
పరుచుకున్న రంగురంగుల
సింగిడి తెలంగాణ!

పదేండ్లలో
వందేండ్ల
అభివృద్ధికి
బాట

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

జూన్ 2 నుంచి 22 దాకా..

హైదరాబాద్‌లోని గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి గౌరవ ముఖ్యమంత్రి **శ్రీ కె.చంద్రశేఖర్‌రావు** గారు ఈ వేడుకలను ప్రారంభిస్తారు. సచివాలయ ప్రాంగణంలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించి జాతికి సందేశం ఇస్తారు.

నున్నగ మెరుస్తున్న రోడ్డు పక్కన మోదుగుపూలు మెరుస్తున్నయి. ఊరి చెరువు నీళ్లల్ల కలువలు కాంతులీనుతున్నయి. చెక్‌డ్యామ్‌ల చేపలు ఎగిరెగిరి మురుస్తున్నయి. పొలంకాడి బోరుబాయి జోరుగ నీళ్లు పోస్తున్నది. పాలపిట్ట పరవశిం చిపోతుంటే.. పంటచేను పాల కంకులు కంటున్నది. ఎడ్ల బండ్లన్నీ వడ్ల బండ్లు అవుతున్నయ్. కట్ట మైసమ్మ ముందు కోడిని కోసి బోనమెత్తిన పాట.. నడిఊర్ల బతుకమ్మై ఆడుతున్నది. స్వరాష్ట్రం కోసం మహోద్యమమైన తెలంగాణ.. నేడు మహోజ్వలమై వెలుగుతున్నది.. సబ్బండవర్గాల సంక్షేమ సమాహారంగా సంబురం జరుపుకుంటున్నది.

**ఇది పదేండ్లల్ల పల్లెపల్లెనా రాశిబోసిన సంపతి!**
**ఇది ప్రతి ఇంటికీ చేరుకున్న సంక్షేమ ప్రగతి!**

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ

## బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి: సర్పంచ్ మర్రి తిరుపతిరావు



బోనకల్, జూన్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు కెవిఎం జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం జరిగిన సన్నాహక సమావేశంలో భాగంగా జూన్ 2వతేదిన తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుతుంది . జూన్ 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు బడి బాట కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో 6తరగతి నుండి 10తరగతిచదివే విద్యార్థులను పాఠశాలలో లో చేరే విదంగ బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ఎస్ఎంసి చైర్మన్ బండి పుల్లయ్య, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యయులు శ్రీనివాసరావు, పి ఈ టి మాధవ రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండ ఎర్రజెండా: పాలడుగు భాస్కర్




మధిర జూన్ 1 ప్రజా పాలన ప్రతినిధి:కార్మికులకు అండ ఎర్రజెండాయని ఇట్లాంటి కార్మికుల జెండాను మధిర నియోజకవర్గంలో ఎగరవేయాలని మధిర నియోజకవర్గ ఇంచార్జ్ పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు. మధిర జోన్ సమావేశం గురువారం దోర్నాల విజయ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ మతతత్వం పేరుతో ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెట్టి ప్రజా క్షేత్రాన్ని విస్మరిస్తున్నారు. ప్రజా చైతన్యంతో బిజెపి మనువాదాన్ని మట్టు పెట్టాలన్నారు. రాబోయే ఎన్నికల్లో సిపిఎం మధిర నియోజకవర్గంలో పోటీ చేస్తుందన్నారు. మధిర గడ్డపై ఎర్ర జెండా ఎగరవెయ్యాలనారు. ప్రాంతాల్లో ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజాక్షేత్రంలో పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పనిచేయాలన్నారు. మధిర నియోజకవర్గం లో కార్మికుల కండగా, కార్మికుల సమస్యలను నిత్యం పరిష్కరించడంలో ఎర్రజెండా ఎప్పుడూ తోడుగా ఉంటుందని ఇట్లాంటి ఎర్రజెండాను గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంగన్వాడి పరివార్ మిలన్ కార్యక్రమం



మధిర జూన్ 1 ప్రజా పాలన ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతా మూర్తి ఆదేశానుసారం గురువారం ఉదయం బిజెపి మధిరపట్టణ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంగన్వాడి పరివార్ మిలన్ కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంలోని అంగన్వాడి కేంద్రం నెంబర్ రెండు నందు అక్కడి విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులను కలిసి పౌష్టికాహారం గురించి తెలియజేసి పిల్లలకు పౌష్టికాహారం అందజేసి వారి యొక్క తల్లిదండ్రులతో మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కుంచం మల్లేశ్వరి, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు పపట్ల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, కోన నరసింహారావు, జిల్లా నాయకులు మర్సకట్ల స్వర్ణాకర్, అంగన్వాడి కేంద్ర నిర్వాహకురాలు మై నీడి సామ్రాజ్యలక్ష్మి , మహిళా మోర్చా నాయకులు, మహిళలు,మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకి వ్యతిరేకంగా నడుస్తున్న పాఠశాలల, కళాశాలల పైన చర్యలు తీసుకోవాలి: ఏబీవీపీ కోరుట్ల నగర కార్యదర్శి సునీల్



కోరుట్ల, జూన్ 01 ( ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల పట్టణంలో కొన్ని ప్రైవేట్ కళాశాలలు మరియు పాఠశాలలు ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకి వ్యతిరేకంగా నడుస్తున్నాయని ఏబీవీపీ కోరుట్ల నగర కార్యదర్శి సునీల్ అన్నారు. ఇలాంటి యాజమాన్యాలు లాభామే ద్యేయంగా ప్రభుత్వ నిబంధనలకి వ్యతిరేకంగా నడుపుతున్నప్పటికీ స్థానిక అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని మండిపడ్డారు. ఇలాంటి కళాశాలల, పాఠశాలల వల్ల విద్యార్థులకి తీవ్ర ఇబ్బంది ఉ ందని వెంటనే అటువంటి వాటి పైన చట్టపరమైన చర్యలు తీస్కొని యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేసారు. లేని యెడల రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం అని సునీల్ హెచ్చరించారు.

## ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన గ్రామ సర్పంచ్ మంగా శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం జూన్ తేది 1 ప్రజా పాలన ప్రతినిధి :మంచాల్ మండల్ బండలేమూర్ గ్రామానికి అనుసంధానమైన ఎస్సీ కాలానికి చెందిన జోగు ఇందిరమ్మ బిక్షపతి దంపతుల ఏకైక కుమార్తె జోగు సుష్మ వివాహానికి బండలేముర్ గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మా కాలనీ కి వచ్చి మా కూతురి వివాహానికి పదివేల రూపాయలు సహాయం చేసినందుకు గ్రామ సర్పంచ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము, అలాగే మరెన్నో వివాహాలకు సహాయం చేసే విధంగా గ్రామ సర్పంచ్ కి భగవంతుడు ఎల్లవేళలా తోడుగా ఉ ండాలని కోరుతున్నాము. ఇప్పటివరకు ఏ గ్రామ సర్పంచ్ అయినా ఒక ఆడపడుచు ఇంటికి వచ్చి వారి వివాహానికి తన వంతుగా ఆర్థిక సహాయం చేయడం అనేది జరగలేదు, అయినప్పటికీ బండలేముర్ గ్రామ సర్పంచ్ ఆడపడుచు ఇంటికి వెళ్లి వారి వివాహానికి తన వంతుగా ఆర్థిక సహాయం చేయడం అనేది చాలా సంతోషంగా ఉంది ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేస్తున్నందుకు వారి కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము అని బిక్షపతి ఇందిరమ్మ దంపతులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముత్యాల ఐలయ్య, కాంగ్రెస్ గ్రామ యూత్ నాయకులు కే. కిషన్ నాయక్, జోగు జగదీష్, చెన్నారెడ్డి గూడెం కారోబార్ పాండు, జోగు బిక్షపతి ,ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మడుపల్లిలో ఘనంగా కంటివెలుగు వైద్య శిబిరం ప్రారంభం





మధిర జూన్ 1 ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు లో భాగంగా, మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి ఏడో వార్డులో గురువారం ఘనంగా వైద్య శిబిరం ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మున్సిపల్ వైస్ చైర్-పర్సన్ విద్యాలత వెంకటరెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ వరలక్ష్మి ఓంకార్ మరియు ఏడో వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్ హాజరై మాట్లాడుతూ" లిసర్వేంద్రియానాం నయనం ప్రధానం " అనే పెద్దల సూక్తిని మనసుతో విన్న కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో కండ్ల సమస్య లతో ఎవరు బాధ పడొద్దు అనే మంచి సంకల్పంతో ఈ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది. ఏడో వార్డు కౌన్సిలర్ కళ్యాణి కిరణ్ మాట్లాడుతూ మడుపల్లి గ్రామం లో ఈ విడుతలో ఏడో వార్డు లో చివరిగా జరుగుతున్న ఈ శిబిరంలో కండ్ల సమస్యలతో బాధపడుతూ ఇప్పటివరకు చూపించుకోని మిగిలిన వారందరూ ఇక్కడకు వచ్చి పరీక్షలు చేయించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత కళ్ళజోడు అవసరమైన వారు ఖమ్మం లో శస్త్రచికిత్సలో చేయించుకోగలరు అని తెలిపారు. ఈ శిబిరం డాక్టర్ పృథ్వి ఆధ్వర్యంలో పీహెచ్సీ తరుపున కంటి వెలుగు డాక్టర్ రాగ సుధ హెచ్ ఇ ఓ ఎస్ గోవింద్, హెచ్ ఎస్ లంకా కొండ య్య, ఏఎన్ఎం డి లీలా, సునీలా, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరావు కంటి వెలుగు సిబ్బంది అప్టో మెట్రిస్ట్ తిరుమల రావు డీఈవో వేణు మరియు ఆశ మెప్మా అంగన్వాడీ సిబ్బంది తోపాటు ఈ కార్యక్రమంలో తొగరు. ఓంకార్, బి ఆర్ ఎస్ పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి మేడికొండ. కిరణ్,7వ వార్డు అధ్యక్షులు మోదుగు రాజ, బి ఆర్ ఎస్ నాయకులు పొదిలి. గంగయ్య, తోటమాలరాయప్ప, కనకపూడి. భాస్కర్, యేసుపోగు. దానయ్య, నంద్రు. బాబు,కనకపూడి. రమేష్ నంద్రు గురవమ్మ, పల్లపాటి. సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జనశిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో జీ.20 ఈవెంట్..




తల్లాడ(ఖమ్మం), జూన్ 1 (ప్రజా పాలన న్యూస్): జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ప్రజల భాగస్వామ్యం ఈవెంట్ ను ఖమ్మం జిల్లా జె యస్ యస్ డైరెక్టర్ వై. రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. భారత ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా జీ20 జన భాగీదారి ఈవెంట్ ఒకటే భూమి-ఒకటే కుటుంబం -ఒకటే భవిష్యత్ అనే నినాదంతో ప్రజల భాగస్వామ్యం అనే కార్యక్రమం లో భాగంగా ఈ నెల జూన్ 1 నుండి 15వ తేది వరకు రోజుకు రెండు ఈవెంట్స్ చొప్పున చేస్తున్నామని డైరెక్టర్ తెలిపారు. జనశిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం పట్టణంలో ముస్తఫానగర్ , కొత్తగూడెం అల్లిపురం, నందు ఉచిత టైలరింగ్, బ్యూటిషన్ ఎంబ్రాడర్ శిక్షణ పొందుతున్న లబ్ధిదారుల సెంటర్స్ లలో ఖమ్మం జిల్లా డైరెక్టర్ రాధాకృష్ణ పాల్గొని లబ్ధిదారుల తో జి% 20 పోస్టర్ రిలీజ్, కేక్ కటింగ్ క్విజ్ ఈవెంట్ చేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో ప్రజలందరిని భాగసములను చేసి చైతన్య పరిచారు. ప్రతి ఒక్కరు స్వయం శక్తితో ఎదగాలన్నారు. అందరు ఆరోగ్య వంతంగా ఉండాలి అంటే ప్రతిఒక్కరు వ్యాయామం, సైక్లింగ్, వాకింగ్ చేయాలన్నారు. ప్రజలను ఆలోచింప చేయుటకు అభిరుద్ధి చెందుటకు కావలసిన జ్ఞానాన్ని అందించాలన్నారు. భారత ప్రభుత్వం వారు అందించే ఉచిత స్వయం ఉపాధి శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో యస్ కె రజియా,రిసోర్స్ పర్సన్స్ జాస్మిన్, కవిత, చాందిని, జులేఖ బేగం, శాంతి, అనిత, చంద్రకళ, రసూల్ బీ, ప్రశాంతి, నాగమణి, నాగేశ్వరావు , జె యస్ యస్ స్టాఫ్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవరణ దినోత్సవం జరపాలి



ఇబ్రహీంపట్నం జూన్ తేది 1 ప్రజాపాలన ప్రతినిధి: నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కి కృతజ్ఞత భావం తో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నటువంటి నిజాం కాలేజీ నుండి ప్రారంభమవుతున్న ప్రదర్శన భారీ ర్యాలీ కార్యక్రమము ఆబిడ్స్ లోని నెహ్రూ విగ్రహం వద్దనుండి మొహంజా మార్కెట్ మీదుగా గాంధీ భవన్ వరకు భారీ ర్యాలీ కార్యక్రమం ఉంటుంది , తదనంతరం గాంధీభవన్ లో తెలంగాణరాష్ట్ర ము ఇచ్చిన సోనియా గాంధీ కి కృతజ్ఞత సభను నిర్వహించడం జరుగుతుంది . కావున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముద్దుబిడ్డ మల్రెడ్డి రంగారెడ్డి పిలుపు మేరకు మార్నింగ్ మంచాల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని హైదరాబాద్ లో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి మన మాంచల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులూ , యూత్ కాంగ్రెస్ నాయకులూ , అన్ని అనుబంధసంఘాల నాయకులూ , అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు , యువకులు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయండి.

## ప్రైవేట్ పాఠశాలలు వద్దు ... ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

ఇబ్రహీంపట్నం జూన్ 01 ప్రజా పాలన ప్రతినిధి: ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచి తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలను కాదని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచిన మన పోల్కంపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి చెరుకూరి ఆండాలు, గిరి దంపతుల ప్రథమ కుమారుడు చిరంజీవి గౌతమ్ సోషల్ వెల్ఫేర్ స్కూల్ పోటీ పరీక్షలో విజయం సాధించి ఇబ్రహీంపట్నం రెసిడెన్షియల్ స్కూల్లో సీట్ సాధించాడు. పాఠశాలలో ఒకప్పుడు వివి టీచర్ గా సేవలను అందించిన కంబాలపల్లి సుకన్య, బాలరాజ్ దంపతుల ద్వితీయ కుమార్తె చిరంజీవి మైథిలి కూడా పోటీ పరీక్షలో విజయం సాధించి నల్ల కంచె రెసిడెన్షియల్ హాస్టల్లో సీట్ సాధించింది.

## ఆర్ఓబి పై ఏర్పడ్డ అగాధానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలి: బోనకల్ సిపిఎం గ్రామ శాఖ డిమాండ్



బోనకల్ , జూన్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ రైల్వే బ్రిడ్జిపై పెద్ద అగాధం ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఫ్లైఓవర్ పై విద్యుత్ లైట్లు లేక రాత్రిపూట ఏర్పడ్డ అగాధానికి ద్విచక్ర వాహనదారులు ఆ గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారని, ఇతర వాహనాలు వెళ్ళుటకు కూడా ఆగాదం ఆటంకంగా ఏర్పడిందని, ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి పెద్ద ప్రమాదం జరగకముందే అగాధానికి మరమ్మత్తులు చేపట్టాలని బోనకల్ సిపిఎం గ్రామ శాఖ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాస్, శాఖ సభ్యులు బిల్లా విశ్వనాథం ,చెన్న లక్ష్యాద్రి ,మాజీ సర్పంచ్ భూక్య జాలు ,వార్డ్ నెంబర్ ఉప్పర శ్రీను , యుపిఎస్ ఎస్ఎంసి చైర్మన్ బొబ్బిళ్ళపాటి రాజు ఉన్నారు.

# అధికారుల సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలి

**ప్రజాప్రతినిధులను , ప్రజలు భాగస్వాములను చేయాలి**

**పాఠశాలల ప్రారంభించడానికి ముందు ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయండి**

**సంక్షేమం , అభివృద్ధిని వివరిస్తూ దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలి**

**స్థాయి సంఘాల సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి**



మంచిర్యాల బ్యూరో, జూన్ 01, ప్రజాపాలన: ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారుల సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని, అందులో ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వాములు కావాలని జెడ్పి చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. జిల్లా ప్రజాపరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు ఆమె అధ్యక్షతన బుధవారం జెడ్పి సమావేశ మందిరంలో నిర్వహించారు. సమావేశానికి పలువురు అధికారుల గైర్హాజరుపై జడ్పీ చైర్ పర్సన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ముందస్తు అనుమతి తీసుకోకుండా రాకపోతే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. రెండవ స్థాయి కమిటీ సమావేశంలో గ్రామీణాభివృద్ధి , మూడవ స్థాయి కమిటీ సమావేశంలో వ్యవసాయ రంగం లో చేపట్టిన అభివృద్ధి, 4వ స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా లోని విద్యా , వైద్య విధానం పై , 5వ స్థాయి కమిటీ సమావేశంలో జిల్లాలోని మహిళల సంక్షేమం, అభివృద్ధి ప్రగతి పై సమగ్రంగా చర్చ జరిగింది. ఆయా శాఖల అధికారులు తమ శాఖల్లో చేపట్టిన ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన స్థాయి కమిటీ సమావేశాల్లో ఇతర శాఖల పనితీరుపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల లలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయించబడిన తేదీలలో తమ శాఖలలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఉత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

**వరిదాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉత్సవాలు జరపండి : జడ్పీ టిసి ముత్తె సత్తయ్య**

రైతులు పండించిన పంట కొనుగోలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని లక్షెట్టిపేట జడ్పీ టిసి ముత్తె సత్తయ్య మండిపడ్డారు. కల్లాలలో వరిదాన్యం రాశులు గా పోసుకుని నెలలు గా పడిగాపులు కాస్తున్నారని అన్నాడు. 40 కిలోల బస్తా లో 5కలోలు అదనంగా తూకం వేసి పట్ట పగలే రైతులను దోచుకున్నారని విమర్శించారు. రైతు వేదికల్లో కాకుండా కొనుగోలు కేంద్రాల్లో దశాబ్ది ఉత్సవాలు జరుపుతే రైతులు సంతోష పడుతారని ఎద్దేవా చేశారు. సభ్యులు నిలదీస్తారని భయపడి గత నెల 5న జరిగే సమావేశం వాయిదా వేశారని విమర్శించారు. మిషన్ భగీరథ పథకం పూర్తిగా విఫలమైందని అన్నాడు. పాఠశాలల భవనాలు నిర్మిస్తున్నారు కానీ బోధించే ఉపాధ్యాయులు ఏరని ప్రశ్నించాడు. లక్షెట్టీ పేట మండలం లోని తలమడుగు (గిరిజన ) గూడెంలో ని గిరిజనులు ర్యాలీ గుడ్ పూర్ గ్రామంలో పత్తి ఏరబోతే అటవి అధికారులు వారిని అడ్డుకుంటున్నారని పేర్కొన్నాడు. జన్నారం జడ్పీటిసి ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులను అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం చేసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఫోన్ చేసినా అధికారులు స్పందించడం లేదని ఆయన అన్నాడు. ఈ సమావేశంలో హాజీపూర్ జడ్పీ టిసి పుష్పూరి శిల్ప , జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. నరెందర్ , ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 77 | హైదరాబాద్, జూన్ 02 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పెండింగ్..!

## ఆశావహుల చూపు.. ప్రగతి భవన్ వైపు



### గత నెల 27తో ముగిసిన ఇద్దరు ఎమ్మెల్సీల పదవీకాలం

### ఖాళీ అయిన రాజేశ్వర్ రావు, ఫరూఖ్ హుస్సేన్ సీట్లు

### ఆ స్థానాల్లో అభ్యర్థులెవరో తేల్చని సీఎం కేసీఆర్

### ఆశావహుల చూపు.. ప్రగతి భవన్ వైపు

### గత అనుభవాల దృష్ట్యా ఆచి తూచి అడుగులు

హైదరాబాద్ : గవర్నర్ కోటా ఎమ్మెల్సీలెవరనేది సీఎం కేసీఆర్ పెండింగ్ లో పెట్టారు. గత నెల 27తో ఎమ్మెల్సీలు డీ రాజేశ్వర్ రావు, ఫరూఖ్ హుస్సేన్ పదవీ కాలం ముగిసింది. అంతకు ముందే అభ్యర్థులెవరో ఖరారు చేసి రాజ్ భవన్ కు జాబితా పంపుతారని ఆశావహులు భావించారు. ప్రస్తుతానికి కేసీఆర్ ఆ అంశాన్ని ప్రస్తుతానికి పెండింగ్ లో పెట్టడం గమనార్హం. ప్రస్తుతం రాజేశ్వరరావు, ఫారూఖ్? హుస్సేన్ మైనార్టీ కోటాలో ఎమ్మెల్సీలుగా కొనసాగుతున్నారు. తన పదవిని మరో మారు రెన్యూవల్ చేయాలని రాజేశ్వరరావు సీఎం కేసీఆర్ ను కోరుతున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన రాజేశ్వర్ రావు వరుసగా మూడో సారి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. జీహెచ్ఎంసీకి మాజీ కో ఆప్షన్ సభ్యురాలు విద్యావర్ధని కూడా క్రిస్టియన్ సామాజికవర్గం నుంచి ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తున్నారు. ఇదే కోటాలో ఎమ్మెల్సీ కవిత అనుచరుడు, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ పేరు కూడావినిపిస్తోంది. మెదక్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ కూడా రిటైరయ్యారు. ఆయన మరోమారు తన పదవిని రెన్యూవల్ చేయాలని అధినేతను కోరినట్టు తెలుస్తోంది. కామారెడ్డి జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడు ఎంకే ముజీబుద్దీన్ మైనార్టీ కోటాలో ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తున్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్న వారిలో శ్రవణ్? దాసోజు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టీఎస్పీఎస్సీ మాజీ చైర్మన్ గంటా చక్రపాణి, మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ తదితరులున్నారు.

(మిగతా 6లో..)



## మీరే నా బలం.. మీరే నా బలగం.. మల్యాలలో మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట : మీరే నా బలం.. మీరే నా బలగం. మీ కోసం ఇంకా కష్టపడుతా.. మరింత సేవ చేస్తా. మీ ఆశీస్సులు, దీవెనలు, మీరిచ్చే బలం ఉన్నంత కాలం మీకు సేవ చేస్తూనే ఉంటానని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం మల్యాల గ్రామంలో మంత్రి హరీశ్‌రావు గురువారం పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు జడ్పీ చైర్మన్ రోజా శర్మతో కలిసి మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. మల్యాల గ్రామానికి గ్రామస్తుల సహకారంతో రాష్ట్ర స్థాయి అవార్డు వచ్చింది. ఎటు వైపున చూసినా గ్రామ రూపురేఖ లు మారిపోయాయని, గల్లీ, గల్లీలో సీసీరోడ్లు వేసుకున్నామని తెలిపారు.

**పుట్టబోయే బిడ్డకు న్యూట్రిషన్ కిట్.. పుట్టిన బిడ్డకు ఇచ్చేది కేసీఆర్ కిట్**

మరో వారం రోజుల్లో గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అందిస్తామని హరీశ్‌రావు తెలిపారు. పుట్టబోయే బిడ్డకు న్యూట్రిషన్ కిట్. పుట్టిన బిడ్డకు ఇచ్చేది కేసీఆర్ కిట్. ఇది కేసీఆర్‌కు ప్రజల మీద ఉన్న ప్రేమగా మంత్రి చెప్పుకొచ్చారు.

(మిగతా 6లో..)

# బీజేపీ బహిరంగ సభలు..

## రాష్ట్రానికి మోడీ, అమిత్ షా, నడ్డా



హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో తెలంగాణ పాగా వేయడమే లక్ష్యంగా కార్యాచరణను సిద్ధం చేస్తోంది. మోడీ 9 ఏండ్ల పాలనలో చేసిన అభివృద్ధిని వివరించేందుకు 'మహాజన్ సంపర్క్ యాత్ర'లను ఎన్నికల శంఖారావ సభలుగా మార్చుకొనేందుకు ప్లాన్ చేసింది. ఈ నెలలో నిర్వహించే సభల్లో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొననున్నారు. ఈ ఏడాది ఎన్నికలు జరుగనున్న తెలంగాణతో పాటు రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల్లో ప్రధాని మోడీ ర్యాలీలు ఉండేలా పార్టీ పెద్దలు ఇది వరకే కార్యాచరణ రూపొందించారని తెలుస్తోంది. ఈ నెలలో ముగ్గురు బీజేపీ అగ్రనేతలు తెలంగాణలో పర్యటించనున్నారు. (మిగతా 6లో..)

# కేసీఆర్ కాగితపు పులి..

## ఆయన కథ ముగిసింది: గద్దర్



హైదరాబాద్ :కేసీఆర్ ఎక్కడ పోటీ చేసినా..అక్కడికి వెళ్లి ఆయనకు వ్యతిరేకంగా పాటపాడతానని ప్రజా గాయకుడు గద్దర్ అన్నారు. సంఘాలు, పార్టీలకు అతీతంగా అందరం కలిసి కేసీఆర్ ను కూలుద్దాం అని పిలుపునిచ్చారు. వాజ్ పేయి కలిశారు. అమిత్ షా పలుకరించారు. అంబానీ కూడా సమయం ఇస్తారు కానీ..కేసీఆర్ మాత్రం కలవడని..గేట్ దగ్గరే ఆపేస్తారని మండిపడ్డారు. సోమజిగూడా ప్రెస్ క్లబ్ లో పదేండ్ల తెలంగాణను దండుకున్నది ఎవరు? దగా పడ్డి ఎవరు.? అనే అంశంపై తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ మీటింగ్ లో గద్దర్ పాల్గొన్నారు. ప్రజల కోసం ఏమీ చేయలేకపోయానని..ప్రజలంతా తనను క్షమించాలని గద్దర్ కోరారు. తెలంగాణను బాగు చేసుకోవాలంటే..అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే అందరం కలిసి కేసీఆర్ను గద్దె దించాలన్నారు. టార్గెట్ కేసీఆర్ లాగా పనిచేయాలని చెప్పారు. కేసీఆర్ ఒక కాగితపు పులి అని..వాడి ఎరా ముగిసిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ప్రతి తెలంగాణ బిడ్డ గర్వించాల్సిన

# గొప్ప సందర్భం ఇది..!

### తెలంగాణ అవతరణ శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్




హైదరాబాద్: తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గురువారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ కోసం వివిధ దశలో జరిగిన పోరాటాలు, ఉద్యమాలు, తాగ్యాలను సీఎం స్మరించుకున్నారు. రాష్ట్ర సాధన పోరాట క్రమంలో ఎదురైన కష్టాలు, ఎదుర్కొన్న అవమానాలను అధిగమించిన అడ్డంకులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ స్వయం పాలనకు 9ఏళ్లు పూర్తి చేసుకొని పదో వసంతంలోకి వెళ్తున్నామన్నారు. అనుమానాలు పటాపంచలు చేస్తూ అద్భుతంగా నిలదొక్కుకున్నామన్నారు. ప్రత్యర్థుల కుయుక్తులు తిప్పికొడుతూ నిలదొక్కుకోవడం అత్యద్భుతమని చెప్పారు.వెనుకబాటుతనానికి గురైన తెలంగాణ నేడు దేశాన్ని ముందుకుతీసుకెళ్తోందన్నారు. ప్రభుత్వ కృషి, ప్రజలందరి భాగస్వామ్యంతో విజయం సాధించామని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం దేశానికే ఆదర్శంగా నిలువడం సంతృప్తికరంగా ఉందన్నారు. 'తెలంగాణ మోడల్' పాలన దేశ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని, తెలంగాణ వంటి పాలన కావాలని అన్ని రాష్ట్రాల ప్రజలు కోరుతున్నారన్నారు. దేశ ప్రజలందరి ఆదరాభిమానాలు పొందడం మన ఘన విజయమని, ఇది ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ గర్వించాల్సిన గొప్ప సందర్భమన్నారు. అన్నిరంగాల్లో గుణాత్మక అభివృద్ధిని సాధిస్తూ మహోజ్వల స్థితికి చేరుకుంటున్న తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని మూడు వారాల పాటు అంగరంగ వైభవంగా జరుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలన్నారు.

# తెలంగాణ కన్నా ఉత్తమ పాలన ఏ రాష్ట్రంలో ఉందో చెప్పాలి..

### ప్రతిపక్షాలకు మంత్రి కేటీఆర్ సవాల్



హైదరాబాద్ : రాష్ట్రంలోని ప్రతిపక్షాలపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్ర ప్రభుత్వంపై అనవసర ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాలకు కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ కన్నా ఉత్తమ పాలన ఏ రాష్ట్రంలో ఉందో చెప్పాలి. తెలంగాణ కన్నా మెరుగైన మోడల్ రాష్ట్రాన్ని చూపించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. 75 ఏండ్లు పాలించిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు ఏం చేశాయి. మేం 9 ఏండ్లలో అభివృద్ధిలో అద్భుతాలు చేసి చూపించాం. బీజేపీ, కాంగ్రెస్ పరిపాలన కొత్త సీసాలో పాత సారా మాదిరి. కేంద్ర మంత్రులు టాయిలెట్స్, రైల్వేస్టేషన్లలో లిఫ్టులు ఓపెన్ చేస్తున్నారు. మేం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టులు కడుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. (మిగతా 6లో..)



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


సంపాదకీయం

శుక్రవారం 02, జూన్ 2023

## దశాబ్ది తెలంగాణలో ఐటీ ముద్ర

గ్లోబల్ కంపెనీల పెట్టుబడుల గమ్యస్థానం తెలంగాణ. ప్రపంచంలో దిగ్గజ సంస్థలుగా పేరున్న అనేక పరిశ్రమలు హైదరాబాద్‌లో తమ కంపెనీలను నెలకొల్పుతున్నాయి. గత తొమ్మిదేండ్లలో తెలంగాణలో ఐటీ రంగం అద్భుత ఫలితాలతో దేశానికి ఆదర్శంగా నిలిచింది. సీఎం కేసీఆర్ దార్శనికత, మంత్రి కేటీఆర్ కృషితో వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడంతోపాటు, తెలంగాణ బిడ్డలకు లక్షలాది ఉద్యోగాలు వచ్చాయి. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్.. గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించడంలో విశేషంగా కృషి చేస్తున్నారు.ఐటీ రంగంలో ప్రభుత్వం తొమ్మిదేండ్లలో దాదాపు రూ. 22,700 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలను ఆమోదించిం ది. రూ.4 లక్షల కోట్ల పైచిలుకు (50 బిలియన్ డాలర్ల) పెట్టుబడితో 23 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించింది. ఐటీ రంగంలో తెలంగాణ మొదటిస్థానంలో నిలిచింది. దేశంలోని ఐటీ ఉద్యోగాల్లో ప్రతి మూడింట ఒక ఉద్యోగం మనదే కావడం విశే షం. 140 కోట్ల జనాభా కలిగిన మన దేశంలో సాయుధ దళాలు సహా అన్ని రంగాలను కలుపుకొని 60 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు (0.5% శాతం మంది) మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఇవ్వగలుగుతున్నది. అలాంటిది 4 కోట్ల జనాభా ఉన్న తెలంగాణలో 2 శాతానికి పైగా అంటే ఆరు లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. మిగతా చదువుకున్న యువతకు స్వయం ఉపాధి లేదా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పిస్తున్నది. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పెట్టుబడుల ఆకర్షణ కోసం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి ఇటీవల కేటీఆర్ రెండు వారాలపాటు యూకే, యూఎస్‌లో పర్యటించారు. తద్వారా రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించి 42 వేల ఉద్యోగాల కల్పనకు కృషి చేశారు. 'ఐడియాస్ ఫర్ ఇండియా' అంశంపై మే 12న లండన్‌లో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న మంత్రి కేటీఆర్.. తెలంగాణ చేపట్టిన వివిధ పథకాల గురించి వివరించారు. 'అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజినీర్స్' ఆధ్వర్యంలో అమెరికాలోని నెవాడా రాష్ట్రం హెండర్సన్‌లో నిర్వహించిన ఎన్విరాన్‌మెంటల్ అండ్ వాటర్ రిసోర్సెస్ కాంగ్రెస్‌లో పాల్గొని కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల విజయగాథను వివరించారు.తెలంగాణలో వ్యాపార రంగానికి, పెట్టుబడులకు ఉన్న అవకాశాలను గ్లోబల్ కంపెనీలకు వివరించి, ఒప్పించి.. వాటిని రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి కేటీఆర్ సక్సెస్ అవుతున్నారు. ఆ మధ్య దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరైన మంత్రి కేటీఆర్ కొత్త పెట్టుబడులతోపాటు భవిష్యత్ పెట్టుబడులకూ తెలంగాణను గమ్యస్థానంగా మార్చడంలో ఆ సమావేశాలను ఫలవంతం చేశారు. రూ.21 వేల కోట్లు పెట్టుబడులు వచ్చేలా కృషి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం దావోస్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ పెవిలియన్' సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. తెలంగాణ భౌగో ళిక స్వరూపంతో పాటు 8 ఏండ్లలో వివిధ రంగాల్లో సాధించిన పెట్టుబడులు, పారిశ్రామిక, ఐటీ దాని అనుబంధ రంగాల్లో చేపట్టిన టీ హబ్ కార్యక్రమాలను పారిశ్రామికవేత్తలు ఆసక్తిగా తిలకించారు.గత ఐదేండ్లలో అత్యధిక పెట్టుబడులను ఆకర్షించిన వ్యక్తిగా కేటీఆర్ ప్రత్యేక గుర్తింపు పొందారు. 2022 ఏడాదిలోనే తెలంగాణ దాదాపు 215 కంపెనీల నుంచి లైఫ్ సైన్సెస్ రంగంలో రూ. 6,400 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించింది. 2020 దావోస్‌లో నాలుగు రోజుల పర్యటనలో అప్పటి ఆల్ఫాబెట్, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, కోకకోలా సీఈవో జేమ్స్ క్వేన్సీ, సేల్స్ ఫోర్స్ స్థాపకుడు చైర్మన్ మార్క్ బెనియాఫ్, యూట్యూబ్ సీఈవో సుసాన్ వొజ్కికి లాంటి కార్పొరేట్ దిగ్గజాలతో సమావేశమై.. దాదాపు రూ.500 కోట్ల పెట్టుబడులకు కంపెనీలతో ఒప్పం దం కుదుర్చుకున్నారు. ఇలా ఇక్కడి యువతకు ఉపాధి కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తున్నది. ఐటీ, ఐటీఈఎస్ రంగాన్ని కేవలం హైదరాబాద్ నగరానికే పరిమితం చేయకుండా.. రాష్ట్రంలోని టైర్-2, టైర్-4 పట్టణాలకు కూడా విస్తరించే దిశగా కేసీఆర్ సర్కారు అడుగులు వేస్తున్నది. దీంతో ఐటీ కంపెనీలతోపాటు, భారీ పరిశ్రమలు ఆయా జిల్లాల్లో విస్తరిస్తున్నాయి. కోదాడలో రోబోక్స్, బెల్లంపల్లిలో సనాతన అనలిటిక్స్ , పరకాల కేంద్రంగా నడిచే డిజియోధ అనే కంపెనీలు సహా వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, సిద్దిపేట లాంటి జిల్లాలకు ఈరోజు ఐటీ కంపెనీలు విస్తరిస్తున్నాయి. పరిశ్రమల విషయానికొస్తే.. ఆ మధ్య మహబూబ్‌నగర్ జిల్లాలోని దివిటిపల్లి వద్ద సుమారు 270 ఎకరాల్లో అమరరాజా లిథియం అయాన్ బ్యాటరీ కంపెనీకి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అమరరాజా గ్రూప్ ఇక్కడ రాబోయే పదేండ్ల కాలంలో రూ. 9,500 కోట్ల పెట్టుబడి పెట్టబోతున్నది. దీంతో ఇక్కడ ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 వేల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. కేటీఆర్ నాయకత్వంలో ఐటీ రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. దేశంలో పనిచేస్తున్న మొత్తం ఐటీ ఉద్యోగుల్లో ఐదో వంతు హైదరాబాద్ నుంచే పనిచేస్తుండటమే ఇం దుకు నిదర్శనం. రాష్ట్రం ఏర్పడే నాటికి హైదరాబాద్ ఐటీ రంగం లో 3 లక్షల 23 వేల మంది పని చేసేవారు. ఇప్పుడు దాదాపు 10 లక్షల మంది ప్రత్యక్షంగా పని చేస్తున్నారు. దేశ ఐటీ రంగంలో వచ్చిన కొత్త ఉద్యోగాల సంఖ్యలో బెంగళూరు నగరాన్ని హైదరాబాద్ దాటింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నొవేషన్ హబ్ టీ-హబ్ తెలంగాణలో రూపుదిద్దుకొని, జాతీయ, అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకున్నది. దశాబ్దంలోకి అడుగెడుతున్న బీఆర్ఎస్ నేతృత్వంలోని తెలంగాణ.. ఐటీలో అద్భుతాలు సాధి ంచి తెలంగాణ బిడ్డలకు ఉపాధి అవకాశాలను పెంచింది.

# ఆంక్షలే అస్త్రంగా అమెరికా !




కొట్టవద్దు తిట్టవద్దు, పొమ్మనకుండా పొగబెట్టు...ఎలా దారికి రారో చూద్దాం...అన్నట్లుగా ఆర్థిక ఆంక్షలను ఆయుధాలుగా చేసుకొని అమెరికా, పశ్చిమ దేశాలు, సామ్రాజ్యవాదులు, వాటి తొత్తులు అనేక దేశాల మీద దాడులు చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో ఇవి బాగా పెరిగాయి. వాషింగ్టన్ కేంద్రంగా పని చేస్తున్న ఆర్థిక మరియు విధాన పరిశోధనా కేంద్రం (సిఇపిఆర్) "ఆర్థిక ఆంక్షల మానవీయ పర్యవసానాలు" అనే శీర్షికతో ఒక అధ్యయనాన్ని ప్రచురించింది. మానవ హక్కులు, ప్రజాస్వామ్యం వంటి పెద్ద కబుర్లు చెప్పే పశ్చిమ దేశాల దుర్మార్గాన్ని అది ఎండగట్టింది. ఆంక్షలలో రెండు రకాలు, ఐరాస విధించేవి ఒక తరగతి. ఇవి స్వంత పౌరుల పట్ల లేదా ఇతర దేశాల మీద కాలు దువ్వే పాలకులను దారికి తెచ్చేందుకు సమిష్టిగా విధించేవి. ఐరాసతో నిమిత్తం లేకుండా కర్ర ఉన్న వాడితే గొర్రె అన్నట్లుగా తమకు లొంగని దేశాలు, సంస్థలు, వ్యక్తుల మీద ఏకపక్షంగా అమెరికా, దాని మిత్ర దేశాలు విధించేవి రెండవ కోవకు చెందినవి. కేవలం కమ్యూనిస్టులుగా ఉన్నందుకు, ప్రపంచమంతటా కమ్యూనిజాన్ని అరికట్టే మొనగాడిగా ఉన్న తమకు కూతవేటు దూరంలోనే ఒక సోషలిస్టు దేశం ఉనికి లోకి రావటాన్ని సహించలేని అహంతో అమెరికాలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ అమానవీయ ఆంక్షలను క్యూబా మీద అమలు జరుపుతున్న సంగతి తెలిసిందే. 1992 నుంచీ ప్రతి ఏటా 2020లో కరోనా కారణంగా తప్ప వాటిని ఖండిస్తూ ఐరాస సాధారణ అసెంబ్లీలో తీర్మానం పెట్టటం దాన్ని అమెరికా, ఇజ్రాయెల్ వ్యతిరేకించటం, అమెరికా వత్తిడిని తట్టుకోలేక కొన్ని దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉండటం తప్ప మిగిలిన దేశాలన్నీ ఖండించినా అమెరికా ఖాతరు చేయటం లేదు. ఐరాస విధించేవి తప్ప భద్రతా మండలి అనుమతి లేని మిగిలిన ఆంక్షలన్నీ చట్టవిరుద్ధమైనవే. దేశమంటే మట్టి కాదు, మనుషులు అని చెప్పిన మహాకవి గురజాడ ప్రకారం అనేక దేశాలను అనేకంటే అక్కడి పౌరుల జీవితాలను అతలాకుతలం చేస్తున్న ఈ దుర్మార్గాలను నిరోధించే సత్తా ఐరాసకు లేదు. 1960 దశకం నాటికి ప్రపంచంలోని నాలుగు శాతం దేశాలు ఐరాస, అమెరికా, ఐరోపా సమాఖ్య ఆంక్షలకు గురికాగా ప్రస్తుతం 54 దేశాలు లేదా 27 శాతానికి చేరాయి. వీటి జిడిపి నాలుగు నుంచి 29 శాతానికి పెరిగింది. ఇది ఆందోళన కలిగించే అంశం. ఇటీవలి పరిణామాలను చూస్తే బరాక్ ఒబామా ఏలుబడిలో సంస్థలు లేదా వ్యక్తుల మీద ఏడాదికి 544 కొత్త ఆంక్షలు విధిస్తే అవి ట్రంప్ కాలంలో 975, వర్తమాన జో బైడెన్ ఇప్పటి వరకు సగటున 1,151గా ఉన్నాయి. దీర్ఘకాలంగా అమల్లో ఉన్నవాటిలో క్యూబా మీద 1960 దశకం నుంచి అమలు జరుగుతుంటే ఇరాన్ మీద 1979, ఆఫ్ఘనిస్తాన్ మీద 1999 నుంచి అమల్లో ఉన్నాయి. ఐరాస మానవ హక్కుల మండలి 2014లో ఆమోదించిన తీర్మానంలో ఏకపక్ష ఆంక్షలు పౌరుల మీద చూపుతున్న ప్రతికూల ప్రభావాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నది. ఆ తరువాత తీవ్రత, సంఖ్య రీత్యా ఇంకా పెరిగాయి తప్ప తగ్గలేదు. ఔషధాల దగ్గర నుంచి అన్నింటి మీద అమెరికా విధించిన ఆంక్షల వలన క్యూబా అపార నష్టానికి గురైంది. ఒక దశలో వ్యవసాయ పరికరాలైన ట్రాక్టర్ల వంటి వాటికి కూడా డీజిలు, పెట్రోలు దొరక్క గుర్రాలతో సాగు చేసుకోవాల్సి వచ్చింది. క్యూబా మీద ఆంక్షల వలన తమకు జరిగిన నష్టం గురించి అమెరికా సంస్థలు కూడా గగ్గోలు పెట్టాయి. ఎవడి గోల వాడిది. క్యూబా పాలసీ ఫౌండేషన్ అనే సంస్థ 2002లో వేసిన అంచనా ప్రకారం ఏటా అమెరికా ఆర్థిక వ్యవస్థకు 360 కోట్ల డాలర్ల నష్టం జరిగింది. తరువాత అక్కడి కార్పొరేట్ల ఒత్తిడి మేరకు ఆంక్షలను సడలించటంతో 2000-2006 కాలంలో అమెరికా వార్షిక ఎగుమతులు 60 లక్షల నుంచి 35 కోట్ల డాలర్లకు పెరిగాయి. అయినప్పటికీ తమకు ఏటా 120 కోట్ల డాలర్ల మేర నష్టం జరుగుతున్నట్లు 2009లో అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ పేర్కొన్నది. ప్రారంభం నుంచి తమకు 753 బి.డాలర్ల నష్టం జరిగిందని క్యూబా సర్కార్ చెప్పింది. అమెరికాకు ఏటా 484 కోట్ల డాలర్ల మేర, క్యూబాకు 68.5 కోట్ల డాలర్ల మేర నష్టం జరిగినట్లు క్యూబా పాలసీ ఫౌండేషన్ అంచనా వేసింది. భిన్నమైన అంశాల ప్రాతిపదికన చెప్పే ఈ అంచనాలు ఒకదానికి ఒకటి పొసగవు. ఉదాహరణకు 2015లో అల్ జజీరా ప్రచురించిన ఒక విశ్లేషణ ప్రకారం ఆంక్షలు ప్రారంభమైన 55 సంవత్సరాలలో క్యూబాకు 1.1 లక్షల కోట్ల నష్టం జరిగింది. ఇరాన్ మీద విధించిన ఆంక్షల కారణంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన అత్యవసర ఔషధాల జాబితాలోని 32తో సహా 73 ఔషధాలకు అక్కడ కొరత ఏర్పడింది. ఆఫ్ఘనిస్తాన్‌లో తలసరి ఆదాయం దారుణంగా తగ్గింది. 2021లో అమెరికాతో చేసుకున్న ఒప్పందం ప్రకారం తాలిబాన్లు తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత అదే అమెరికా, ఐరోపా సమాఖ్య 960 కోట్ల డాలర్ల విలువగల ఆఫ్ఘన్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నాయి. ఇది ఆ దేశ జిడిపిలో సగం. ఆంక్షల కారణంగా విదేశాల నుంచి ఏటా వచ్చే 80 కోట్ల డాలర్ల మేర నిలిచిపోయాయి. వెనెజులా మీద 2017లో విధించిన ఆంక్షల కారణంగా 2020 నాటికి దేశ దిగుమతులు 91 శాతం తగ్గాయి. దాదాపు పూర్తిగా దిగుమతుల మీదనే ఆహారం సమకూర్చుంటున్న వెనెజులా దిగుమతులు 78 శాతం పడిపోయాయి. చమురు ఎగుమతులపై ఆంక్షల కారణంగా జీవన ప్రమాణాలు తగ్గి శిశు, సాధారణ మరణాల రేటు పెరిగింది. తమ ఆంక్షల కారణంగా ఇబ్బందులు పడిన జనం ఇరాన్, వెనెజులా పాలకులపై తిరుగుబాటు చేసే విధంగా పురికొల్పటమే లక్ష్యమని అమెరికా విదేశాంగశాఖ మాజీ మంత్రి మైక్ పాంపియో గతంలో చెప్పాడు. ప్రపంచ భద్రత, ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పేరుతో ఇలాంటి దుర్మార్గమైన ఎత్తుగడలను అమలు చేస్తున్నారు. ఆంక్షలు ప్రకటించిన ఏ దేశంలోనైనా జనాన్ని ఇబ్బంది పెట్టటం తప్ప వీటిని సాధించలేదు. అవి సమర్ధించే అనేక దేశాల్లో వాటి జాడే కనపడదు. సోషలిస్టు బాట నుంచి వైదొలిగేట్లుగా లేదా తనకు అనుకూలంగా మార్చుకొనేట్లు క్యూబా మీద అమలు జరుపుతున్న ఆంక్షల ప్రభావం ఏమాత్రం లేదని విలియం లియోగ్రాండే అనే విశ్లేషకుడు చెప్పాడు. ప్రాణాలైనా ఇస్తాంగానీ అమెరికాకు లొంగేది లేదన్న కమ్యూనిస్టుల ప్రత్యేకత ఇది. అన్ని దేశాల మీద ప్రకటిస్తున్న ఆంక్షల లక్ష్యం కూడా లొంగదీసుకోవటమే. అణు పరీక్షలు జరుపుతున్నదనే కారణంతో ఇరాన్ మీద భద్రతా మండలి విధించిన ఆంక్షలు కొన్ని కాగా దానితో నిమిత్తం లేకుండా అమెరికా, ఇతర దేశాలు విధించినవి మరికొన్ని. అణు కార్యమం నిలిపివేతకు అంగీకరించిన ఇరాన్‌తో దానికి ప్రతిగా స్పందించాల్సిన అమెరికా ఏకపక్షంగా ఒప్పందం నుంచి వైదొలిగింది. తమ భద్రతకు ముప్పుతెచ్చే ఎత్తుగడలో భాగంగా ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకోవద్దన్న రష్యా వినతిని ఖాతరు చేయకుండా ముందుకు పోతుండటంతో తప్పనిసరై సైనిక చర్యకు దిగిన పుతిన్‌పై ఆంక్షలు విధించి దేశ ఆర్థిక రంగాన్ని దెబ్బతీసి జనాన్ని వీధుల్లోకి తెచ్చి పుతిన్ సర్కార్‌ను గద్దె దింపాలని అమెరికా చూసింది. వాణిజ్య పోరు పేరుతో చైనాను తన దారికి తెచ్చేందుకు అంతకు ముందే పూనుకుంది. వివిధ సందర్భాలలో మనతో సహా అనేక దేశాలను బెదిరించటం చూస్తున్నదే. ఉక్రెయిన్ మీద మిలిటరీ దాడులు జరుపుతున్నదనే కారణంతో రష్యాకు చెందిన సంస్థలు, వ్యక్తుల మీద ఆంక్షలు విధించారు. రష్యా ఐటి, ఇంజనీరింగ్ వంటి రంగాలకు అవసరమైన వస్తువులు, సేవల ఎగుమతుల మీద బ్రిటన్ నిషేధం విధించింది, 70 శాతం సెమీ కండక్టర్ల ఎగుమతులు నిలిచాయి. అమెరికా, ఇతర నాటో దేశాల చమురు, గ్యాస్ ఎగుమతుల నిషేధం, చమురు ధరలపై ఆంక్షల గురించి తెలిసిందే. దేశాల వారీ చూస్తే అమెరికా 374, కెనడా 156, బ్రిటన్ 95, ఐరోపా సమాఖ్య 44, స్విడ్జర్లాండ్ 42, ఆస్ట్రేలియా 28 చొప్పున కొత్త ఆంక్షలు విధించాయి. ఇరాన్ మీద కొత్తగా 115 ఆంక్షలు ఈ దేశాలు విధించాయి. హిరోషిమాలో ఇటీవల జరిగిన జి7 దేశాల శిఖరాగ్ర సమావేశానికి ముందు పలు ఆంక్షలకు తెరతీశారు. వాటి వివరాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది. ఇప్పటికే అమలు జరుపుతున్న ఆంక్షల వలన రష్యా ప్రభావితం అవుతున్నది. చమురును ఆరవై డాలర్లకు మించి కొనకూడదన్న ఆంక్ష వలన గానీ రాయితీ ధరలకు వివిధ దేశాలకు అమ్ముతున్న కారణం కావచ్చు. ప్రస్తుత రష్యా చమురు సగటు ధర 58.62 డాలర్లు ఉంది. ఆర్మీనియా నుంచి అది దిగుమతి చేసుకున్న ఎలక్ట్రానిక్స్ 3,700 శాతం పెరిగాయి. వివిధ దేశాల మీద 2023 ఫిబ్రవరి 22 నాటికి విధించిన ఆంక్షల సంఖ్య గురించి స్టాటిస్టా సమాచారం ఇలా (పట్టిక) ఉంది. చైనా మార్కెట్‌లో మరింతగా తన వస్తువులను అమ్ముకొనేందుకు, దిగుమతులను అడ్డుకొనేందుకు, చైనాకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందకుండా చూసేందుకు అమెరికా ఆంక్షలను అమలు జరుపుతోంది. 2008లో రెండు కొత్త ఆంక్షలను విధించగా తరువాత 2018 నాటికి వాటిని 59కి పెంచింది. తరువాత నాలుగు సంవత్సరాలలో 29,300, 89,36 కొత్తగా విధించింది. వీటిలో ఇటీవలి కృత్రిమ మేధ, సెమీకండక్టర్ల ఎగుమతుల మీద విధించిన ఆంక్షలు తీవ్రమైనవి. తద్వారా చైనా ఆర్థిక రంగాన్ని కుదేలు కావించాలని చూస్తున్నది. 2023 తొలి మూడు మాసాలలో విధించిన ఆంక్షలను పరిగణలోకి తీసుకుంటే పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షల సంఖ్య 36,500 దాటింది. తాము విధించిన వాటితో పాటు ప్రతిగా తమ మీద విధించిన ఆంక్షలతో పశ్చిమ దేశాలు కూడా కొంత మేరకు ప్రభావితం అవుతాయి. వాటి తీవ్రత పెరిగి తమ లాభాలు, అసలుకే ముప్పు వచ్చేంత వరకు కార్పొరేట్ సంస్థలు రంగంలోకి రావు. డాలరు పెత్తనం తగ్గుతుందని అనేక మంది చెబుతున్నప్పటికీ ప్రస్తుతం ఉన్న పరిస్థితి చూస్తే అది అంత తేలిక కాదని కొందరు విశ్లేషకులు చెబుతున్నారు. వివిధ దేశాల రిజర్వు బ్యాంకుల్లో డాలరు నిల్వలు 2021 డిసెంబరులో 7,085.92 బిలియన్ డాలర్లుంటే 2022 ఆగస్టులో 6,652.32 బి.డాలర్లకు మాత్రమే తగ్గాయి. ఇదే కాలంలో మొత్తం రిజర్వు బ్యాంకుల ఆస్తుల్లో చైనా యువాన్ నిల్వలు నామ మాత్రం నుంచి 6.2 శాతానికి పెరిగాయి. అందువల్లనే అమెరికా నిమ్మకు నీరెత్తినట్లు ఉంది, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నది. సామ్రాజ్యవాదులు, దానితో చేతులు కలుపుతున్న శక్తుల తీరు తెన్నులను చూస్తే తమకు లొంగని దేశాల మీద ఆంక్షలను రోజు రోజుకు పెంచటాన్ని గమనించాము. రానున్న రోజుల్లో ఇదే ధోరణి కొనసాగితే ఆయుధ యుద్ధాలకు బదులు ఆంక్షల దాడులతో జనాలకు ఇబ్బందులు మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఐరాస వీటిని నిరోధించలేదని ఇప్పటికే తేలిపోయింది. అందువలన యుద్ధాలనే కాదు ఆంక్షలనూ వద్దంటూ జనం వీధుల్లోకి రావాల్సిన అవసరం ఉంది.

## చివరి నిశ్శబ్దం

నడిరేయి
తనపై చేతిని వేశాను
ఒళ్ళు చల్లబడినట్టు అనిపించింది
చేతిని గట్టిగా పట్టుకుని
పేరుతో పిలిచాను.. లేవలేదు
ఒక్కసారి నేను చల్లబడిపోయాను
సులోచనాల్ని తగిలించుకుని
లైటు వేశాను.. పడుకునే ఉంది
ఏ చిన్నపాటి కదలిక లేకుండా
తన్ని కుదుపుతూ
మాట్లాడవేమని పీల స్వరంతో వేడాను
చలనం లేదు..చచ్చేంత భయంతో
ముఖంలోకి ముఖం పెట్టాను
పెద్దబొట్టు ఒంటి ముక్కురాయి
శాంతంగా రోజులానే కనిపించింది
పలుకు లేదంతే!
హడావిడి చేయడానికి
వయసు లేదు.. అర్థం అయింది
అలాగే వద్ద కూర్చుని
తన అరచేతిని చేతుల్లోకి తీసుకుని
మౌనంగా చూస్తున్నాను
ఎండిన దుఃఖం
లోన కుండపోతగా కురుస్తోంది
ఒక్క చుక్క బయటకు రావటం లేదు
పైరును కోసిన తరువాత
ఒట్టిపోయిన పొలంలా
కోతతో మనసు మూగబోయింది
ఫోనెత్తి అందర్నీ పోగేయాలనుకున్నాను
చేయాలనిపించలా
తనతో ఇలాగే .. మౌనంగా మాట్లాడాలి
ఇంతటి ఏకాంత నిశ్శబ్దం
అందరూ వచ్చాక దక్కదు
జంట ప్రయాణం ఈ వేళతో
ఇదే ఆఖరు
రేపు భౌతికంగా తను ఉండదు
గోడకు పటమై వేలాడుతుంది
ఈ కుదుపుకు నేను
చచ్చి బతుకుతానో
బతికి చస్తానో... తెలియదు
జ్ఞాపకాలన్నింటినీ తోడుకుంటున్నాను
తను నాలో ప్రవహించిన జీవనది
వేకువా తొందరగా తెలవారకు
రేపటి తన సమాధి వద్ద
ఇంత ప్రశాంత దుఃఖాన్ని
అనుభవించలేను
ఈ రాత్రి తను ఇంకా
నాతో బతికేవుంది.

**తెలుగు వెంకటేష్**

## తెలంగాణ అవతరణ దినోత్సవం

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :తాండూర్ నియోజకవర్గంలో తెలంగాణ అవతరణ దినోత్సవం దశాబ్దోస్తావనలను సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వివిధ కార్యక్రమాలను అధికారులు విజయ తాండూర్ శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి అన్నారు రోజు తాండ్ర పట్టణంలో దుర్గ గార్డెన్ లో జరిగిన ఆవేశంలో ఆయన ప్రసంగిస్తూ ప్రభుత్వంలోని అన్ని , డిపార్ట్మెంట్ల అధికారులు సమావేశం ఏర్పాట్ సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ దశాబ్దస్తాల సందర్భంగా జూన్ 2 నుంచి జరిగే వివిధ కార్యక్రమాలను ప్రజలు కార్యకర్తలు నాయకులు అందరూ విజయవంతమయ్యాలా చూడాలని ఆయన కోరారు ప్రజల కోసం ఉ పయోగపడే వివిధ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు ఈ ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్ ఆర్డిఓ అశోక్ కుమార్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5న పాడిరైతుల ధర్నాను జయప్రదం చేయండి

కొణిజర్ల జూన్ 1 (ప్రజా పాలన న్యూస్):ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల మండలం తెలంగాణ విజయ డైరీ పరిరక్షణ సమితి నాయకులు ఇమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ పాడిరైతులకు ప్రభుత్వం తరుపున అందించవలసిన 4 రూపాయలు ఇన్సెంటివ్, పశువుల ఇన్సూరెన్స్, బర్రెలు,ఆవుల కోసం డిడిలు తీసిన వారికీ ఇప్పటికి పంపిణీ జరుగలేదు. తదితర సమస్యలు పరిష్కారం చేయడంలో విజయడైరి విఫలమైనది అన్నారు. పాలు అధికంగా ఉన్నప్పటికీ డైరి అధికారులు రైతులను ప్రొత్సహించకుండ కాలయాపన చేస్తుంటే రైతులు ప్రైవేట్ డైరీలను ఆశ్రయిస్తున్నారు అని అన్నారు. కావున %ఖా% పరిరక్షణ సమీతి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంకు పిలుపునివ్వటం జరుగుతుంది పాడిరైతులకు ప్రభుత్వం లీటర్ 4రూపాయిల ఇన్సెంటివ్స్ గత మూడు సంవత్సరాలుగా చెల్లించడం లేదు మరియూ పశువుల ఇన్సూరెన్స్ పథకం కూడ లేదు. లోన్ తీసుకున్న వారికీ డైరి తరుపున 10 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం లేదు పాడిరైతుల సమస్యలు పరిష్కరించాలని జూన్ 5 న ఉదయం 11 గంటలకి లాలపేట విజయ డైరీ వద్దకు పాడి రైతులు అందరూ వచ్చి ఈ ధర్నాలో పాల్గొనాలి అని కోరుకుంటున్నాము.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



తిమ్మాపూర్(శంకరపట్నం)జూన్ 01 ప్రజాపాలన రిపోర్టర్: మానకొండూర్ నియోజక వర్గం తిమ్మాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో గురువారం రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్, మాన కొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ సుమారు రూ.50 లక్షల నిధులతో గ్రామపంచాయితీ కార్యాలయం నూతన భవనం, సీసీ రోడ్లు, మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం బీ.ఆర్.ఎస్. పార్టీ జెండాను ఆవిష్కరించి, పోలంపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.

## కళాశాలల్లో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి: డీఐఈఓ శ్రీధర్ సుమన్



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 1 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఈ నెల 2 నుండి 22 వరకు జిల్లాలోని ఇంటర్మీడియేట్ కళాశాలల్లో "తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు" ఘనంగా నిర్వహించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి (డిఐఈఓ) శ్రీధర్ సుమన్ అన్నారు. గురువారం ఇంటర్ విద్య కార్యాలయం నుండి ప్రభుత్వ, ప్రైవేట్, ప్రభుత్వ రంగ కళాశాలల యాజమాన్యాలకు పలు ఆదేశాలిచ్చారు. ముందుగా కళాశాలల ప్రారంభ దిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్ని యాజమాన్యాలు తమ కళాశాలల్లో నిర్ధారిత సంఖ్యలో అడ్మిషన్లు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి ఆదేశాలను తప్పక అమలు పర్చాలని, ఆదేశానుసారం నేడు 2న అవతరణ దినోత్సవం, 3వ తేదీన వ్యాసరచన పోటీ , 5వ తేదీన వక్తృత్వ పోటీ, 6న పాటల పోటీ, 7న జానపద నృత్యాల పోటీ, 8 న పెయింటింగ్, రంగోళీ పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. 19 న తెలంగణ హరితహారం లో భాగంగా విస్తృతంగా మొక్కల పెంపకం నిర్వహించాలి. 20 వ తేదీన "తెలంగాణ విద్య దినోత్సవం" లో భాగంగా పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేయాలి. ఉచిత పాఠ్యపుస్తకాలు, అన్ని కళాశాలల్లో ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని సంబంధిత తేదీలో అధికారులకు తగు నివేదికలు పంపించాలని సూచించారు.

## పరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూన్ 1, ప్రజాపాలన : జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్ తో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలాదేవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఏ. ప్రేమ్ కుమార్, తహసిల్దార్లతో వరి ధాన్యం కొనుగోలు, రవాణా, ఇండ్ల పట్టాల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించడం ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకి వచ్చే రైతుల సౌకర్యం త్రాగునీరు, నీడ వసతులు కల్పించడంతోపాటు కొనుగోలు చేసిన ధాన్యం సంబంధిత రసీదును రైతుకు అందజేయాలని, వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేయాలని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు టాకింగ్ చేసిన రైసు మిల్లులకు తరలించాలని, గన్నీ సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో దాని ఉండకుండా రైసు మిల్లులకు, ఇంటర్మీడియట్ గోదాములకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇతర ప్రాంతాల నుండి ధాన్యం రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల నుండి దాన్యం తీసుకువచ్చిన లారీల నుండి త్వరగా దిగుమతి చేసుకొని తిరిగి పంపించాలని తెలిపారు. లారీ ట్రాన్స్పోర్ట్ యజమానులు ధాన్యం తరలింపునకు అధికారులతో కలిసి పని చేయాలని సూచించారు. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో సంబంధిత సొమ్ము చెల్లింపులు త్వరగా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జూన్ 2, 3 తేదీలలో దరఖాస్తులు స్వీకరించి, 4, 5 తేదీలలో పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని 6వ తేదీన పట్టాలు పంపిణీ చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టరేట్ తో ప్రజలకు మరింత చేరువలో ప్రభుత్వ సేవలు

### ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్



మంచిర్యాల బ్యూరో, జూన్ 1, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లాలో ఈనెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు చేతుల మీదుగా ప్రారంభించనున్న సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల (కలెక్టరేట్) సముదాయం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ మరింత చేరువలో ఉంటాయని ప్రభుత్వ విప్, చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, డి. సి. పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ట్రైన్ కలెక్టర్ పి. గౌతమితో కలిసి సందర్శించారు. కలెక్టరేట్ భవనంలోని జిల్లా శాఖల కార్యాలయాలు, దరఖాస్తుదారులు వేచి ఉండే ప్రాంతాలు, భవన ప్రాంగణం, గార్డెనింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూరు శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం సేవలు అన్నింటినీ ఒకే చోట అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమీకృత కలెక్టరేట్ భవనాలను చేపట్టడం జరిగిందని, జిల్లాలోని నస్పూర్ లో ఏర్పాటు చేసిన సమీకృత కలెక్టరేట్ లో అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా కార్యాలయాలు ప్రజలకు చేరువలో ఒకే చోట ఉంటాయని, తద్వారా ప్రజల సమస్యల పరిష్కారం వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. ఈనెల 9న కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్నందున జిల్లా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కందికట్కూరు ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఆరెపల్లి మోహన్



ఇల్లంతకుంట(శంకరపట్నం) జూన్ 01 ప్రజాపాలన రిపోర్టర్: ఇల్లంతకుంట మండలంలోని కంధికట్కూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు గురువారం మానకొండూర్ మాజి ఎం ఎల్ ఏ, విప్ ఆరెపల్లి మోహన్ హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, గౌడ సంఘం నాయకులు ఆరేపల్లికి ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజి ఎంపిటిసి తిరుపతి, కిషన్ రావు, రజనికాంత్ గౌడ్, బూమయ్య, విజయ్, పర్శరాములు గౌడ్, సంతోష్ గౌడ్, మహేష్ యాదవ్, జాగిరి రమేష్ గౌడ్, అల్లాడి రఘు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఇండ్లను జీవో 59 కింద 10% శాతానికి క్రమబద్ధీకరించాలని కలెక్టర్ కు వినతి



మేడిపల్లి, జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) : హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ నాయకత్వంలో ఉప్పల్ బీఆర్ఎస్ నాయకుల బృందం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి ఉప్పల్ నియోజవర్గంలోని జీవో 59 కింద 30 నోటిఫైడ్ మురికివాడల్లో నివసిస్తున్న పేద ప్రజలు తమ భూములను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వ భూములకు గవర్నమెంట్ విలువలో 10% మాత్రమే వసూలు చేయలని,పాత మరియు కొత్త అప్లికేషన్స్ లకు కూడా ఇదే వర్తింపజేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మురికివాడల్లో నివసిస్తున్న పేద బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం వాటిని వేంటనే క్రమబద్ధీకరించాలని కలెక్టర్‌ను కోరారు.సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సీఎం మరియు ఉన్నత ఆధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, హెచ్ బి కాలనీ ప్రెసిడెంట్ ప్రవీణ్ వంజరి పాల్గొన్నారు.

## ఐకెపి,విఓఏ,ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి: సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శి



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 1 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలో ఐకెపి,విఓఏ, ల జిల్లా స్థాయి సమావేశం జ్యోతి అధ్యక్షతనలో స్థానిక మైనార్టీ ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శి ముంజం శ్రీనివాస్, అల్లూరి లోకేష్ లు మాట్లాడుతూ ఐకెపి, వివో ఏ లను సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, రూ 10 లక్షల సాధారణ బీమా సౌకర్యం కల్పించాలని, తదితర డిమాండ్లపై 44 రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిందన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో 30 తారీఖున యూనియన్ ప్రతినిధి బృందం ఎస్వి రమణ, ఎం నాగేష్, రాజ్ కుమార్, సుమలత, కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ తదితరులు చర్చలు జరిపారని అన్నారు. మంత్రి స్పందిస్తూ ఐకెపి వివో ఏ లు రాష్ట్రంలో గ్రామ మహిళా సమాఖ్యల ద్వారా పొదుపు సేకరణ మరియు అనేక సంక్షేమ కార్యక్రమాల్లో అవిశ్వాసంగా శ్రమిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు తాత్కాలికంగా వాయిదా మాత్రమే వేశారని 15 రోజుల్లో మంత్రి హామీ ప్రకారం సమస్యలు పరిష్కారం కానట్లయితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. 44 రోజులుగా అనేక కష్టాలకు ఓర్చుకొని సమ్మెను విజయవంతం చేసిన ప్రతి ఐకెపి వివోఏలకు యూనియన్ జేజేలు పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్, ఐకెపి వివోఏ ల ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, జ్యోతి వెంకటేష్, తిరుపతి, శ్రీలత, వనిత, తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నం దర్గా వద్ద ఉర్సు ఉత్సవాలు



శంకరపట్నం జూన్ 01 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో గురువారం దర్గా వద్ద ఉర్సు ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండి షేక్ హుస్సేన్ ఇంటి వద్ద నుండి ఊరేగింపుగా గంధాన్ని తీసుకువచ్చి సయ్యద్ అబ్దుల్ రహమాన్, హజరత్ సయ్యద్ అబ్దుల్ రెహమాన్ బాబా, హజరత్ సయ్యద్ అహ్మద్ సూఫీ బాబా, హజరత్ అలీ బాబా సమాధుల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఘనంగా ఉర్సు ఉత్సవాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం జూన్ ఒకటో తేదీన ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఎండి మన్సూర్ తెలియజేశారు.

## బడిబాట సందర్భంగా ఆలేరు గ్రామసభ




యాదాద్రి భువనగిరి జిల్లా 1 జూన్ ప్రజాపాలన:తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట సందర్భంగా గ్రామ సభ ఎస్ . ఎమ్.సి. చైర్మన్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. గ్రామ సభకు ఎస్. ఎం. సి . చైర్మన్ నారాయణ, సీస గోవర్ధన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్థానిక మున్సిపల్ సిబ్బంది, ఎస్ ఎం సి సభ్యులు హాజరయ్యారు. ఈ నెల 3వ తేదీ నుండి నిర్వహించదలచిన బడి బాట మరియు ఈ విద్యా సంవత్సరంలో చేయబోయే పనుల గురించి కార్యాచరణ ప్రణాళిక పై చర్చ జరిగినట్లు తెలిపారు. గడచిన విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాల లో మండల ప్రథమ స్థానం తో పాటు అత్యుత్తమ ఫలితాలు పొందినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, పాఠశాలల ఎస్ ఎం సి చైర్మన్లు, ఎన్ సి సి అధికారి దూడల వెంకటేష్, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సాగర్ రెడ్డి, కోటగిరి శేఖర్, యోగేశ్వర్ రావు, హరనాథ్ రెడ్డి, మంద సోమరాజు, ఖాజా అలీ, నవీన్ కుమార్, రవి, శోభారాణి, భారతమ్మ, నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట పట్టణంలోని పలు నూతనంగా హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న.. నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా నరసరావుపేట జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలోని నూతనంగా గుంటూరు రోడ్డులోని న్యూరాలజిస్ట్ డాక్టర్ సూర ప్రదీప్ కుమార్ రెడ్డి సతీమణి డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో నూతనంగా వెన్నెల చిల్డ్రన్ హాస్పిటల్ ను పలువురు పార్టీ నేతలు మరియు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి , మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కారసాని శ్రీనివాస్ రెడ్డి ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎం రామలింగారెడ్డి , డాక్టర్ మేకల చంద్ర కిరణ్ రెడ్డి , తదితరులుతో కలిసి ప్రారంభించిన గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనంతరం ప్రదీప్ కుమార్ రెడ్డి కి, సతీమణి డాక్టర్ ప్రత్యూష కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పల్నాడు రోడ్డు లోని అనన్య హాస్పిటల్ నూతన భవనాన్ని ప్రారంభించి అనన్య హాస్పిటల్ అధినేత డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖ డాక్టర్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, వివిధ వార్డ్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6న పల్నాడు జిల్లాలో జరిగే ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని జయప్రదం చేయండి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 1 (ప్రజా పాలన ప్రతినిధి): ఈనెల 6న పల్నాడు జిల్లాలో జరిగే ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ పాల్గొంటారని తెలుపుతూ ఎస్సీ వర్గీకరణ సాధింకునే దానిలో భాగంగా మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నీ జిల్లాల పర్యటనలో భాగంగా అనగా ది 06-06-2023 తేదీన పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో సమావేశని ఏర్పాటు చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ జిల్లాలో ప్రతి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు వచ్చి ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరెరు. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం జులై 7వ తారీఖున విజయవాడలో జరగబోవు ఎమ్మార్పీఎస్ 29 వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని అన్నీ జిల్లాలు పర్యటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో లిగుండాల ఆనంద్ మాదిగ. (ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ ),కోట సుబ్బు మాదిగ. (ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా ఇంచార్జ్ ),గుండాల నగేష్ మాదిగ (పల్నాడు జిల్లా కో కన్వీనర్ ),గుండాల రవి కిరణ్ మాదిగ.(సోషల్ మీడియా రాష్ట్ర కోకన్వీనర్) రావినూతల కోటేశ్వరావు మాదిగ. (నరసరావుపేట నియోజకవర్గ కన్వీనర్) నందిగం సాగర్ మాదిగ,(టౌన్ కన్వీనర్), మిట్ట మహేష్ మాదిగ, (టౌన్ కోకన్వీనర్ )పాలెపోగు రాంబాబు మాదిగ, అఖిల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ అభిమానులు సలీం, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిషేధ చట్టంపై అవగాహన సదస్సు



కారంపూడి...జూన్01...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం లో గురువారం బాల్య వివాహాల నివారణ చట్టం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో సిడిపిఓ మాట్లాడుతూ బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని క్షేత్రస్థాయిలో మీటింగ్ ఏర్పాటు చేసి వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అంగన్వాడి వర్కర్స్ ఏఎన్ఎం ఆశ వర్కర్లు బాల్య విహాలు జరిగేటప్పుడు సమాచారం తెలియపరచాలని అన్నారు మెడికల్ ఆఫీసర్ దుర్గారావు మాట్లాడుతూ బాల్య వివాహము చేసుకోవడం వలన కలిగే అనర్ధాలు ఆరోగ్య సమస్యలు గురించి తెలియపరిచారు తాసిల్దార్ మాట్లాడుతూ బాలల వివాహ నిరోధక చట్టం 2006 గురించి క్షుణ్ణంగా వివరించారు పంచాయతీ సెక్రటరీలు వీఆర్వోలు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అందరి క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాల చేపట్టి ప్రజలకు తెలియపరచాలని ఏ ఒక్క గ్రామంలో అయినా బాల్య వివాహం జరిగినట్లు తెలిసిన వారిపై చర్యలు తీసుకొనుటకు వెనకాడకూడదని క్షేత్రస్థాయి సిబ్బంది ఎక్కువగా బడి మానేసిన పిల్లలను గుర్తించి కౌన్సిలింగ్ చేయాలన్నారు ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఎండిఓ శ్రీనివాసరెడ్డి మెడికల్ ఆఫీసర్ దుర్గారావు ఈవో పి ఆర్ డి సత్యప్రసాద్ డిప్యూటీ తాసిల్దార్ కీర్తి స్రవంతి సిడిపిఓ ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లా లోజిల్లాలో 1,61,386 రైతు కుటుంబాలకు 121.29 కోట్ల రూపాయల లబ్ధి: కలెక్టర్ హిమాన్షు శుక్లా




కొత్తపేట జూన్ 01 ప్రజాపాలన ప్రతినిధి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాస్థాయి కార్యక్రమాన్ని రావులపాలెంలోని మల్లిడి కంకిరెడ్డి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ - రైతు భరోసా పిఎం కిసాన్ పథకం కింద ఈ ఖరీఫ్ సీజన్ లో పంట పెట్టుబడి కి మొదటి విడత సహాయానికి సంబంధిన మెగా చెక్కును కొత్తపేట శాసనసభ్యులు జగ్గరెడ్డి.. రాజ్యసభ సభ్యులు సుభాష్ చంద్రబోస్ , జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ,ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, పి గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. వరుసగా ఐదవ సంవత్సరం, ఈ సంవత్సరం మొదటి విడత రైతు భరోసా-పీఎం కిసాన్ కింద ఒక్కొక్క రైతుకు 7500 రూపాయలు జమా అలాగే జిల్లాలో 1,61,386 రైతు కుటుంబాలకు 121.29 కోట్ల రూపాయల లబ్ధిచేకూరిందని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కింద 5,58,900 రూపాయలు ప్రభుత్వం తరుపున చెల్లించామని ప్రభుత్వ విప్ , కొత్తపేట శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని దానిలో భాగంగానే డాక్టర్ వైయస్సార్ రైతు భరోసా- పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ మరియు కొత్తపేట శాసనసభ్యులు జగ్గిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం డాక్టర్ వైయస్సార్ రైతు భరోసా- పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ లో పంట పెట్టుబడికి మొదట విడత సహాయం కింద ఒక్కొక్క రైతుకు 7500 రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పత్తికొండ నుంచి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి జమ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కొత్తపేట శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతే రాజుగా భావించి ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులు పంట పెట్టుబడి కోసం అధిక వడ్డీకి రుణాలు తీసుకోకుండా ప్రతి సంవత్సరం ప్రభుత్వమే 13,500 పెట్టుబడి సాయం కింద అందిస్తుందని.. జిల్లాలో పూర్తిస్థాయిలో విరిగిన ధాన్యాన్ని సైతం సేకరించి 21 రోజుల్లోపు ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి రైతు భరోసా పిఎం కిసాన్ కింద సొంత భూమి కలిగిన 1,56,874 రైతు కుటుంబాలకు రైతు భరోసా కింద 86.28 కోట్ల రూపాయలు పీఎం కిసాన్ కింద 31.31 కోట్ల రూపాయలు , 4,859 కౌలు రైతు కుటుంబాలకు రైతు భరోసా-పీఎం కిసాన్ కింద 3.64 కోట్ల రూపాయలు వెరసి జిల్లా అంతటా 1,61,386 రైతు కుటుంబాలకు రైతు భరోసా కింద 89.92 కోట్ల రూపాయలు, పిఎం కిసాన్ కింద 31.37 కోట్ల రూపాయలు,మొత్తం మీద 121.29 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరిందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా అమలాపురం - రూ. 12.25 కోట్లు, ముమ్మిడివరం-రూ. 16.78కోట్లు, పి గన్నవరం -రూ. 21.30కోట్లు, రాజోలు. -రూ. 19.27 కోట్లు, కొత్తపేట -రూ. 20.80 కోట్లు, మండపేట-రూ. 16.56 కోట్లు, రామచంద్రాపురం- రూ. 14.32 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డేవిడ్ రాజు , రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జిన్నూరి రామారావు (బాబి), డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు,ఆర్డీవో కొత్తపేట ఎం ముక్కంటి, స్థానిక జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, అధికారులు ,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకి ఇన్పుట్ సబ్సిడీ చెక్కులు విడుదల



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు:జిల్లా వ్యాప్తంగా 1,35,867 మంది రైతు సోదరుల ఖాతాలో సాగుబడి పెట్టుబడి సహాయం కింద 2023-24 ఏడాదికి చెందిన తొలి విడత రైతు భరోసా సొమ్ము 102 కోట్లు, ఇన్పుట్ సబ్సిడీ కింద 1052 మందికి 102 లక్షలు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి సి హెచ్. శ్రీనివాస్ వేణుగోపాల్ కృష్ణ, హోం మరియు ప్రకృతి విపత్తుల శాఖ మంత్రి డా తానేటి వనిత పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పత్తికొండ నుంచి రాష్ట్ర స్థాయి రైతు భరోసా, పియం కిసాన్ యోజన పథకం నగదు బదలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ధవళేశ్వరం లోని పునరావాస కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, జిల్లా కలెక్టరు మాధవీలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా సీయం జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు అండగా ఉంటూ వారికి ఆర్ధిక భరోసాను కల్పిస్తూ ఆదుకుంటున్నారన్నారు. అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ. 13,500/- చొప్పున అందించే క్రమంలో ప్రస్తుత 2023-24 సంవత్సరానికి తొలి విడతగా రూ. 7500 లను రైతుల ఖాతాలకు రైతు భరోసా జమ చేసామన్నారు. గతంలో ప్రకృతి విపత్తులకు రైతులు నష్టపోయిన పంట పరిహారం కోసం కేంద్రానికి లేఖ వ్రాసి అరకొర నిధులు మాత్రమే ఇన్ ఫుట్ సబ్సిడీ ఇచ్చేవారని, నేడు సీయం జగన్ మోహన్ రెడ్డి పంట నష్టం జరిగిన తక్షణమే అధికారులను పంపి అక్కడకక్కడ పంట నష్టాన్ని లెక్కించి పరిహారాన్ని అదేసీజన్ లో అందిస్తున్నామన్నారు. స్వర్గీయ వైఎస్. రాజశేఖరరెడ్డి రైతులకు ఎంతో మేలుచేసారని ఆయన తనయుడుగా వారి భాటలోనే సీయం నడుస్తూ అంతకు రెండింతలు రైతులు మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో నేడు వ్యవసాయం పండుగగా రైతులు ఆనందంగా చేస్తున్నారని మంత్రి తెలిపారు. హోంమంత్రి డా. తానేటి వనిత మాట్లాడుతూ గత నాలుగేళ్ళుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వ్యవసాయం పండుగలా చేస్తూ భరోసాను కల్పించారన్నారు. రైతులకు వ్యవసాయంలో అన్ని మెలకువలు తెలియజేసేందుకు, వారి గ్రామాల్లోనే ఆర్బీకేలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా రైతులు భరోసా కల్పిస్తూ ఇటీవల జరిగిన పంట నష్టానికి సంబందించి ఇన్ ఫుట్ సబ్సిడీని 60 రోజుల్లోనే రైతులకు జమ చేసిన ఘనత సీయం జగనన్నకు దక్కిందన్నారు. ఇటీవల 2023 మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వ్యవసాయ, హార్టికల్చర్ పంటలకు ఇన్పుట్ సబ్సిడీ కింద వ్యవసాయ రంగం లోని 577 మంది రైతులకు చెందిన 331.34 హెక్టర్ల పంట నష్టం కింద రూ. 46.83 లక్షలు , హార్టికల్చర్ రైతాంగానికి చెందిన 475 హెక్టార్ల పంట నష్టం కింద రూ. 55.37 లక్షలు నేడు నగదు బదలీ చేసామన్నారు. జిల్లా కలెక్టరు డా. మాధవీలత మాట్లాడుతూ నియోజక వర్గాల వారీగా జమ చేసిన రైతు భరోసా - పిఎం కిసాన్ యోజన ద్వారా అనపర్తి మండలం 20,792 మంది రైతుల ఖాతాలో రూ. 15.59 కోట్లు, రాజానగరం పరిధిలో 30,470 మంది రైతుల ఖాతాలో రూ. 22.85 కోట్లు , రాజమహేంద్ర వరం రూరల్ పరిధిలో 7,452 మంది రైతుల ఖాతాలో రూ. 5.59 కోట్లు, జగ్గంపేట నియోజక వర్గం గోకవరం మండలం 10,808 మంది రైతుల ఖాతాలో రూ. 8.11 కోట్లు, గోపాలపురం పరిధిలో 26,871 మంది రైతుల ఖాతాలో రూ. 20.15 కోట్లు, కొవ్వూరు పరిధిలో 17,468 మంది రైతుల ఖాతాలో రూ. 13.10 కోట్లు, నిడదవోలు పరిధిలో 22,006 మంది రైతుల ఖాతాలో రూ. 16.50 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ బూరుగుపల్లి సుబ్బారావు, సభ్యులు కె. తేజ, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. మాధవరావు, హార్టికల్చర్ అధికారి, వి. రాధాకృష్ణ, మైక్రోఇరిగేషన్ అధికారి రామ్మోహన్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీరు/వర్షపు నీటిని శుద్ధిచేసే కర్మాగారం కోసం సేకరిస్తున్న భూమికి సంబందించి జరిగిన అవతవకలపై ఫిర్యాదు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: "స్వంచ్చంద-స్వచ్ఛభారత్" అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి మున్సిపాలిటీలో చేపడుతున్న మురుగునీరు/వర్షపు నీటిని శుద్ధిచేసే కర్మాగారం కోసం సేకరిస్తున్న భూమికి సంబందించి జరిగిన భారీ అవకతవకలు గురించి ఈరోజు సత్తెనపల్లి నియోజకవర్గ అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక తాహశీల్దార్ గారికి, రెవెన్యూ డివిజినల్ అధికారికి మరియు పల్నాడు జిల్లా కలక్టర్ గారికి పూర్తి ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్షం నాయకుల్లో జనసేనపార్టీ ఉమ్మడి జిల్లా ప్రధానకార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివ నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు దివ్వెల శ్రీనివాసరావు, జై భీం భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్, సి.పి.ఎం. నాయకులు పెండ్యాల మహేష్, సి.పి.ఐ. నాయకులు యిర్మియా, బిజెపి పట్టణ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, బి.ఎస్.పి. నియోజకవర్గ కన్వీనర్ దేవానంద్, జనసేన కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే జగన్ లక్ష్యం: రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 1 ప్రజా పాలన ప్రతినిధి: నవాబు పేట గ్రామం జగనన్న కాలనీ నందు నిర్మాణాలలో ఉ న్న గృహాలను ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా జగనన్న కా లనీ నందు ఇళ్ల నిర్మానాలు శరవేగంగా జరుగుతు న్నాయని గతంలో ఒకే చోట 50 నుండి 100 ఇల్లు మాత్రమే ఉండేవి అన్నారు,నేడు జగనన్న పాలనలో ఒకే చోట సామూహికంగా వేలాది ఇల్లు నిర్మాణం జ రగడంతో వీటిని ఊర్లు అనడం సమంజసంగా ఉం టుందని అన్నారు.జగనన్న కాలనీ నందు అన్నిచోట్ల త్రాగునీరు, విద్యుత్తు,రోడ్లు,డ్రైన్లు తదితర మౌలిక వ సతులు యుద్ధ ప్రాతిపదికన శరవేగంగా జరుగుతు న్నాయని తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరు కూడా ద గ్గరలో ఉన్న సచివాలయం నందు దరఖాస్తు చేసుకో వాలని తద్వారా వారికి స్థలాన్ని కేటాయించి ఇల్లు ని ర్మించుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గింజుపల్లి శ్రీనివాసరావు, వార్డు మెంబర్ పుప్పాలశ్యామల,గింజుపల్లిమ ధు,భా వన బాలరాజు,కట్ట శివకృష్ణ,పుప్పాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి సిమెంట్ బస్తాలు వితరణ



పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) నకరికల్లు: సేవకు ప్రతి రూపంగా నకరికల్లు చెందిన స్వచ్ఛంధ సంస్థ నేటి యువత గ్రూప్ సభ్యులు చేస్తున్న సేవలు అనన్యం... నిరూపమానం. నిరంతరం ఆ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలోని లెనిన్ నగర్ సాయి మదర్ థెరీసా అనాధ వృద్ధాశ్రమం కట్టుబడికి సిమెంట్ బస్తాలు వితరణ చేసి తమ దాతృత్వం చాటారు. సదరు వృద్ధాశ్రమం ఇప్పటివరకు రేకుల షెడ్డు లో నిర్వహిస్తుండగా వర్షాలకు, ఎండలకు ఇబ్బంది తలెత్తడంతో ఆశ్రమ నిర్వాహకురాలు నేటి యువత గ్రూప్ చైర్మన్ షేక్ మాదల నాగూరు ను సంప్రదించగా ఆయన గ్రూప్ సభ్యుల అభిప్రాయాలను తీసుకొని వారి సహాయ సహకారాలతో ఆశ్రమం నిర్మాణానికి తమ వంతుగా 20 సిమెంట్ బస్తాలను గురువారం అందజేయడం జరిగినదని నేటి యువత గ్రూప్ చైర్మన్ నాగూర్ తెలిపారు. కమిటీ సభ్యులతో సిమెంట్ బస్తాలను అందజేసినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జవ్వాజి సుబ్బయ్య, అల్లాభక్షు. యామర్తి రాము. చట్టు బుజ్జి. ఆశ్రమం ఫౌండర్ అండ్ చైర్మన్. జమిలా తదితరులు పాల్గొన్నారు.

## హత్య ఘటనలో నిందితుడు అరెస్ట్




నూజివీడు, జూన్ 01, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణం డాక్టర్ ఎంఆర్ అప్పారావు కాలనీలో సహజీవనం చేస్తూ ఇటీవల పిడపర్తి హైమావతి (25)ని అనుమానంతో గరికే కోటయ్య కర్రలతో దాడి చేసి హత్య చేసినట్లు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ తెలిపారు. నూజివీడు పట్టణ పోలీస్ స్టేషన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి ఈ అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ హత్య సంఘటనలో నిందితుడిని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు స్పష్టం చేశారు. సక్రమంగా సాగే జీవితాన్ని వ్యసనాలు, ఆవేశ పూరిత నిర్ణయాలతో సర్వ నాశనం చేసుకోవడం నేటి సమాజంలో కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యనే డాక్టర్ ఎమ్మార్ అప్పారావు కాలనీలో రాత్రి వేళ ఓ ప్రత్యేక సమావేశం నిర్వహించి పీస్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలంతా శాంత స్వభావంతో, సోదర భావంతో జీవించాలని కోరుకుంటామన్నారు. క్రమశిక్షణలేని జీవితం, ఆవేశం తోడైతే అనర్ధాలు మిగులుతాయని హెచ్చరించారు. క్రమశిక్షణతో మంచి పౌరులుగా జీవించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చెలరేగిన, అసాంఘిక శక్తులు విజృంభించిన, పెచ్చు మీరిన ఆకతాయి చేష్టలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని డయల్ 100 , పోలీస్ స్టేషన్ కు అందించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వివి ఎస్ ఎన్ మూర్తి, పట్టణ ఎస్ఐ శివ నారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విత్తనాల షాపులపై విజిలెన్స్ దాడులు

నూజివీడు, జూన్ 01, ప్రజాపాలన ప్రతినిధి: విత్తనాల షాపులపై విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్, మండల వ్యవసాయ అధికారులు సంయుక్తంగా విస్తృత దాడులు నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిచాలనే



ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్ డా.రవి శంకర్ అయ్యనార్ సూచనల మేరకు ఏలూరు రీజనల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారి కరణం కుమార్ ఆదేశాలతో బుధవారం ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెం, నూజివీడు, చింతలపూడి మండలాలలో విత్తనాల షాపులపై జరిపిన విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జంగారెడ్డిగూడెంలో శ్రీ దేవి ఆగ్రో ఏజెన్సీ విత్తనాల షాపును తనిఖీ చేయగా పుస్తక నిల్వలకు, గోడౌన్ నిల్వలకు వ్యత్యాసం ఉన్నట్టుగా గుర్తించి అ షాపులో నిల్వ ఉన్న కాయగూరలు, అపరాలు విత్తనాలు 3.71 క్వింటాలు విలువ రూ.1,18,740 లును సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అదేవిధంగా నూజివీడులోని అన్నదాత సీడ్స్ విత్తనాల షాపును తనిఖీ చేయగా పుస్తక నిల్వలకు, గోడౌన్ నిల్వలకు వ్యత్యాసం ఉన్నట్టుగా గుర్తించి అ షాపులో నిల్వ ఉన్న కాయగూరలు, మొక్కజొన్న విత్తనాలు 10.16 క్వింటాలు విలువ రూ.5,86,925 లును సీజ్ చేసి ప్రకారం కేసు నమోదు చేసినారు. ఈదాడులలో విజిలెన్స్ అధికారులు డిఎస్పి ఎస్.వెంకటేశ్వర రావు, డిఈఈ పి శ్రీనివాసన్, ఏఈ టి శ్రీనివాసరావు, ఏఓ పి సురేష్, ఏజి పి.శ్రీధర్, ఎస్ఐ లు కే.నాగరాజు, సిహెచ్.రంజిత్ కుమార్,నూజివీడు వ్యవసాయాధికారిణి ఏ చాముండేశ్వరి, సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వలి ఆధ్వర్యంలో ఉచిత ఆక్యుపంక్చర్ శిబిరం




నరసాపురం, జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) : కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని ఏడవ వార్డులో ఆయన నివాసం వద్ద ఈనెల మూడవ తేదీ శనివారం ఉచిత ఆక్యు పంక్చర్ వైద్య శిబిరం నిర్వహించనున్నామని కొవ్వలి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రతి నెల మొదటి శనివారం ఈ ఉచిత ఆక్యుపంచర్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తల, మెడ, మడమ, మోకాళ్ళు తదితర దీర్ఘకాలిక నొప్పులు, వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రముఖ ఆక్యుపంక్చర్ వైద్యులు, కొవ్వలి ఫౌండేషన్ నిర్వాహకులు కొండా శ్రీధర్ ఉచితంగా ఆక్యుపంక్చర్ వైద్యం ద్వారా ఉపశమనం కల్పిస్తున్నారని నరసాపురం పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొవ్వలి రామ్మోహన్ నాయుడు కోరారు. మరిన్ని వివరాలకు తమ ఫోన్ నెంబర్ 9849304430 సంప్రదించాలని సూచించారు.

# తెలంగాణ కన్నా ఉత్తమ పాలన ఏ రాష్ట్రంలో ఉందో చెప్పాలి..

(మొదటి పేజీ తరువాయి)

**తెలంగాణ విజయం సాధించింది..**

తెలంగాణ గత 10 ఏండ్లుగా నీళ్లు, నిధులు, నియామకాలన్న స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తోంది అని కేటీఆర్ తెలిపారు. అందులో తెలంగాణ విజయం సాధించింది. సమగ్ర, సమతుల్య, సమ్మిళిత అభివృద్ధి సాధించింది. విద్య, వైద్య రంగంలో తెలంగాణలో అద్భుతమైన మార్పులు సాధించింది. మెడికల్ కాలేజీల ఏర్పాటుతో సమగ్రమైన మార్పు వచ్చింది. విద్యారంగంలో గుణాత్మకమైన మార్పు సాధించాం. తెలంగాణలో పరిపాలన సంస్కరణలు దేశంలో ఎక్కడా లేవు. అన్ని రంగాల్లో తెలంగాణ తనదైన మార్క్‌ను చాటింది. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తోంది అని కేటీఆర్ వివరించారు.

**అసత్య ఆరోపణలతో కాలం వెళ్లదీస్తున్నారు..**

రాష్ట్రంలోని ప్రతిపక్షాలకు పని లేకుండా పోయింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. 9 ఏండ్లుగా ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలతో కాలం వెళ్లదీస్తున్నారు. ప్రతిపక్షాలు చేసే ఆరోపణల్లో హేతుబద్ధత లేదు. చేతిలో ఉన్న రూపాయిని పారేసి చిల్లర ఏరుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. చిల్లర రాజకీయాలు చేసే నాయకులను ప్రజలు పట్టించుకోరు. మన పాలనను ఇతర రాష్ట్రాల పాలనతో బేరీజు వేసుకోవాలి. ఒకప్పుడు పంటలు పండని చోట నేడు ధాన్యం ఎక్కువైన పరిస్థితి నెలకొంది. ధాన్యం కొంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మీరే నా బలం.. మీరే నా బలగం.. మల్యాలలో మంత్రి హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సీఎం కేసీఆర్ అయ్యాక అవ్వ, తాతల గౌరవం పెరిగింది అని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ రాకపోతే ఇంత అభివృద్ధి జరిగేదా అంటూ.. గత గ్రామ అనుభవాలు గుర్తు చేసి, ఇవాళ జరిగిన గ్రామ అభివృద్ధిని వివరించారు. కాళేశ్వరం నీళ్లతో మండుటెండలలో చెరువులు నిండు కుండలుగా తలపిస్తున్నాయని వివరించారు. ఎవ్వరైనా సరే సద్దితిన్న రేవు తలవాలని కోరారు. రూ.200 పింఛన్ రూ.2 వేలు చేశామని పేర్కొన్నారు.

**కాళేశ్వరంతో రెండు పంటలు..**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బోర్లు వేసినా నీళ్లు పడక బాధపడ్డారని, తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ హయాంలో ఆ బాధ తప్పిందని, ప్రజలకు ఏం కావాలో ఆలోచన చేసి ఇచ్చే సంక్షేమ ప్రభుత్వం మనదని మంత్రి హరీశ్ వెల్లడించారు. గతంలో బోరు బావులు తవ్వి డబ్బులు వృథా చేసుకున్నారని, ఇవాళ కాళేశ్వరం నీటితో రెండు పంటలు పండించుకుంటున్నామని నాటి-నేటి పరిస్థితిని హరీశ్‌రావు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎరువుల కొరత ఉండేదని, కానీ ఇవాళ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రైతుల కోసం 24 గంటల నిరంతర విద్యుత్, ఎరువులు తదితర రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం తలపెట్టిన అంశాలు వివరించారు.రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారికి అండగా ఉంటామని మంత్రి హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. మొదటి విడతలో 40-50 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామ లైబ్రరీకి వారంలో ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తానని హామీనిచ్చారు. గ్రామంలో 808 రైతులకు రైతుబంధు, అనివార్య కారణాలతో మృతి చెందిన 14 మంది రైతు కుటుంబాలకు రైతుభీమా ఇచ్చి ఆదుకున్నామని తెలిపారు. గ్రామంలో ఇటీవల శిక్షణ పొందిన 21 మందికి కుట్టు మిషన్లు త్వరలోనే అందిస్తామని మంత్రి హామీనిచ్చారు. అంతకుముందు 30 రోజుల ప్రణాళికతో మంత్రి సహకారంతో మల్యాల గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నామని గ్రామ ప్రజాప్రతినిధులు వివరించారు. గ్రామంలో 18 రకాల అభివృద్ధి పనులు చేసుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఆశావహుల చూపు.. ప్రగతి భవన్ వైపు

(మొదటి పేజీ తరువాయి)

**పెండింగ్ లో ఎందుకు పెట్టినట్టు**

ఎన్నికల ఏడాది కావడంతో అభ్యర్థుల ఎంపిక అంశంలో కేసీఆర్ ఆచితూచి అడుగులు వేసే అవకాశం ఉంది. సామాజిక వర్గాలు, గ్రూపులు, సీట్లు అడ్జెస్ట్ మెంట్లపై కేసీఆర్ క్షుణ్ణంగా స్టడీ చేస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం ఈ రెండు స్థానాల్లో డీ రాజేశ్వర్ రావు (క్రిస్టియన్), ఫరూఖ్ హుస్సేన్ (ముస్లిం) మైనార్టీలు కొనసాగుతున్నారు. తిరిగి అదే సామాజిక వర్గానికి ఇస్తారా..? లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఇందులో ఒకటి బీసీలకు , మరోటి దళితులకు ఇస్తారనే చర్చకూడా ఉంది. ఇదిలా ఉండగా ఎన్నికల సమయం కావడంతో కీలక సభ్యులు చేజారకుండా ఈ రెండు పదవులను వినియోగించుకునేందుకు తన అమ్ముల పొదిలో పెట్టుకుంటున్నారా..? అనే అనుమానాలున్నాయి.

**గత అనుభవాల దృష్ట్యా**

గతంలో పాడి కౌశిక్ రెడ్డి పేరును ఎమ్మెల్సీగా ప్రతిపాదిస్తూ రాష్ట్ర క్యాబినెట్ గవర్నర్ కు పంపగా ఆమె తిరస్కరించారు. ఆ తర్వాత మాజీ స్పీకర్ మధుసూధనాచారి, కవి గోరేటి వెంకన్న పేరును ప్రతిపాదించగా గవర్నర్ ఓకే చేశారు. పాడి కౌశిక్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని గవర్నర్ రిజెక్ట్ చేసినందున మళ్లీ అలాంటి పరిస్థితి తలెత్తకుండా కేసీఆర్ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని సమాచారం. మే 19న నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులెవరో తీర్మానం చేసి రాజ్ భవన్ కు పంపుతారనే ఆశావహులు భావించారు. కానీ ఆ ప్రస్తావన లేకుండానే క్యాబినెట్ సమావేశం ముగిసింది. దీంతో ఉత్కంఠ మళ్లీ మొదటికి వచ్చింది. ఆ రెండు పదవుల విషయంలో కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారు..? ఎవరికి ఎమ్మెల్సీ పదవులు కట్టబెడతారన్నది ఆసక్తికరంగా మారింది.

# బీజేపీ బహిరంగ సభలు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో దక్షిణ తెలంగాణలో నల్లగొండ లేదా ఖమ్మం జిల్లాలో ఏదో ఒక చోట సభ నిర్వహించాలని భావిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో అమిత్ షా పర్యటిస్తే సత్ఫలితాలు వస్తాయని పార్టీ రాష్ట్ర నాయకత్వం అనుకుంటున్నది. గిరిజనులు, సింగరేణి కార్మికులను ఆకట్టుకోవచ్చని భావిస్తున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల పార్లమెంటరీ సెగ్మెంట్ పరిధిలో పర్యటించేలా ప్లాన్ చేస్తున్నది. అయితే కర్నాటక సరిహద్దు సెగ్మెంట్లలోని జహీరాబాద్ సెగ్మెంట్ లో నడ్డా పర్యటిస్తే బాగుంటుందనే చర్చకూడా సాగుతోంది.

**ఆరు నెలల ముందే శంఖారావం**

కర్నాటక ఫలితాలు ప్రతికూలంగా రావడంతో రాష్ట్ర బీజేపీ కాస్తా డీలా పడింది. ఇక్కడ సభలు నిర్వహించడం ద్వారా కార్యకర్తలు, నేతల్లో ఉత్తేజం నింపడం, ఆరు నెలల్లో జరగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు శంఖం పూరించాలని బీజేపీ అధినాయకత్వం భావిస్తోంది. మొదట హైదరాబాద్ లో మోడీ సభ నిర్వహించాలని భావించినప్పటికీ రూరల్ సెగ్మెంట్లపై దృష్టి సారిస్తే బాగుంటుందనే చర్చ జోరుగా వినిపిస్తున్నది. దక్షిణాదిలో పార్టీకి పట్టున్న కర్నాటక చేజారిన నేపథ్యంలో తెలంగాణపై బీజేపీ అధికంగా ఫోకస్ చేస్తోందని, ఈ నేపథ్యంలో మోడీ సహా ఇతర నేతల ర్యాలీలు ఉంటాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభల్లో జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోంమంత్రి అమిత్ షాతో పాటు ఇతర మంత్రులు కూడా పాల్గొనే అవకాశం ఉంది.

## కె.సుధాకర్ ఆధ్వర్యంలో బులుసు దుర్గా ప్రసాద్ రిటైర్మెంట్




హైదరాబాద్ 1 జూన్ ప్రజాపాలన ప్రతినిధి: Esci ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కె.సుధాకర్ ఆధ్వర్యం లో బులుసు దుర్గా ప్రసాద్ రిటైర్మెంట్ ఫంక్షన్ జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్మెంట్ అయినా వారు ప్రెసెంట్ ఉన్న వారు పాల్గొన్నారు. ముందుగా యూనియన్ అధ్యక్షుడు కె. సుధాకర్ మాట్లాడుతూ దుర్గా ప్రసాద్ చేసిన సర్వీస్ పొగుడుతూ మాట్లాడారు. తరువాత DSV ప్రసాద్, gnmrao, జొన్నల మాధవరావు L V రావు, అనంత శర్మ, S.లక్ష్మి s.rajeswari, swamidas, paramesha, నరసింహ, జనరల్ సెక్రెటరీ మిగతా సభ్యులు అందరూ దుర్గా ప్రసాద్ చేసిన సర్వీస్ గురించి చెప్పినారు. ఆఖరుగా వాకా నాగేశ్వర రావు వందన సమర్పణ చెప్పినారు.

## చౌదరిగూడ గ్రామ పరిధిలో జరిగిన అనుమానాస్పద మృతిపై పూర్తి స్థాయి విచారణ




హైదరాబాద్ 1 జూన్ ప్రజాపాలన ప్రతినిధి: దొండపాడు గ్రామం వినుకొండ మండలం, పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ కు చెందిన జల్దీ కోటేశ్వరరావు (మాల)23-05-2023 నాడు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ చౌదరిగూడ గ్రామ పరిధిలో జరిగిన అనుమానాస్పద మృతిపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిందితులను గుర్తించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. బాధిత కుటుంబ సభ్యులతో కలిసి మాలల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య ఆధ్వర్యంలో ఘట్కేసర్ సిఐ మహేందర్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేష్,గద్ద శ్రీనివాస్, గోపోజి రమేష్, పే రోజు మహేశ్వర్లు, మాల మహానాడు పల్నాడు జిల్లా ఇన్చార్జి వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులు కొమ్ముతోటి పౌలు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.





## వింటేజ్ వైబ్స్ తో పవన్, మహేష్ ఫ్యాన్స్.!



మన టాలీవుడ్ సినిమా దగ్గర ఆల్ టైం బిగ్గెస్ట్ స్టార్స్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు సూపర్ స్టార్ మహేష్ బాబుల కాంబినేషన్ ఎవర్ గ్రీన్ అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏ విషయంలో అయినా కూడా వీరిద్దరి మధ్యనే బలమైన బాక్సాఫీస్ పోటీ, వీరిద్దరే ఒకరికొకరు సరిసాటి. అయితే ఈ సెన్సేషనల్ కాంబినేషన్ నుంచి ఒక్క మల్టీ స్టారర్ పడితే చూడాలని కోరుకునే కోట్లాది మంది ఫ్యాన్స్ ఉన్నారు.ఆ రకమైన మాస్ హిస్టీరియా చూపించిన ఈ ఇద్దరు స్టార్ హీరోస్ ఫ్యాన్స్ అయితే ఇపుడు మళ్ళీ చాలా ఏళ్ళకి వింటేజ్ మాస్ ట్రీట్ ని లేటెస్ట్ గా తమ గ్లింప్స్ లతో ఇచ్చారని చెప్పాలి. మొదటగా పవన్ నుంచి వచ్చిన "ఉస్తాద్ భగత్ సింగ్" లో పవన్ మార్క్ స్వాగ్ అండ్ లుక్స్ డైలాగ్ డెలివరీతో చూపించగా నిన్న మహేష్ నుంచి వచ్చిన "గుంటూరు కారం" నుంచి కూడా మహేష్ మళ్ళీ తన పాత సినిమాల్లో చూసిన వింటేజ్ మార్క్ ని చూపించాడు. దీనితో ఈ ఒక్క విషయంలో మాత్రం ఇద్దరు హీరోల అభిమానులు ఓ రేంజ్ హై లో అయితే ఉన్నారు.

## మోహన్ బాబు వంద కోట్ల సినిమా!



దాదాపు నాలుగు దశాబ్దాలుగా సినీ రంగంలో హవాను చూపిస్తూ దూసుకుపోతున్నారు కలెక్షన్ కింగ్ మోహన్ బాబు. విలన్గా మొదలైన ఆయన నట ప్రస్థానం ఆ తర్వాత హీరోగా క్యారెక్టర్ ఆర్టిస్టుగా నిర్మాతగా ఇలా పలు రకాలుగా కొనసాగింది. ఈ క్రమంలోనే సుదీర్ఘ ప్రయాణంలో ఆయన దాదాపు 500లకు పైగానే చిత్రాల్లో నటించారు. అయితే కొంత కాలంగా సినిమా వేగం తగ్గించారు.ఈ మధ్య కాలంలో పెద్దగా లీడ్ రోల్లో సినిమాలు చేయని మోహన్ బాబు.. గత ఏడాది 'సన్ ఆఫ్ ఇండియా' అనే చిత్రంతో వచ్చారు. కానీ దీనికి ఆశించిన రీతిలో ప్రేక్షకుల నుంచి స్పందన రాలేదు. ఫలితంగా ఈ మూవీ అతి తక్కువ వసూళ్లతో డిజాస్టర్గా మిగిలింది. దీంతో దీని తర్వాత మోహన్ బాబు మళ్లీ గ్యాప్ తీసుకున్నారు. దీనిపై ఆయన ఫ్యాన్స్ నిరాశగా ఉండిపోయారు.మనోజ్ వివాహం తర్వాత బయట ఎక్కడా కనిపించని కలెక్షన్ కింగ్ మోహన్ బాబు.. తాజాగా తిరుపతిలో కనిపించారు. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్న ఆయన.. బయటకు వచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడారు. ముందుగా తిరుమలలో గతంలో కంటే ఏర్పాట్లు బాగున్నాయని చెప్పారు. తర్వాత సినిమాలపైనా కూడా మాట్లాడారు.తిరుమలలో దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడిన మోహన్ బాబు త్వరలోనే భారీ ప్రాజెక్టును చేస్తున్నట్లు వెల్లడించారు. 'మేము త్వరలోనే వంద కోట్ల రూపాయల బడ్జెట్తో ఓ భారీ సినిమాను చేయబోతున్నాం. దీనికి సంబంధించిన వివరాలు అన్నీ విష్ణు బాబు త్వరలోనే వెల్లడిస్తాడు' అని చెప్పారు. దీంతో ఇప్పుడిది టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్గా మారిపోయింది.ఫిలిం నగర్ ఏరియాలో వైరల్ అవుతోన్న సమాచారం ప్రకారం.. మోహన్ బాబు ప్రకటించిన వంద కోట్ల రూపాయల సినిమా చదువు గురించి ఇచ్చే ఓ మెసేజ్తో రాబోతుందట. ముఖ్యంగా మోహన్ బాబు యూనివర్శిటీ ఏర్పాటును ప్రస్తావిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇందులో హీరోగా ఎవరు చేస్తారన్న దానిపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. మొత్తానికి మోహన్ బాబు గట్టి ప్లాన్లోనే ఉన్నారని అర్థం అవుతోంది.

## హాట్ టాపిక్ గా "ఆదిపురుష్" ప్రీ రిలీజ్ ఈవెంట్.!




ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం "ఆదిపురుష్" కోసం అందరికీ తెలిసిందే. బాలీవుడ్ దర్శకుడు ఓంరౌత్ తో ప్రభాస్ మొదటిసారి చేసిన బాలీవుడ్ ప్రాజెక్ట్ ఇది కాగా తెలుగులో కూడా ఏకకాలంలో అయితే తెరకెక్కింది. మరి ఇప్పుడు నెక్స్ట్ లెవెల్ హైప్ ఉన్న ఈ సినిమా కోసం ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తుండగా.ప్రస్తుతం సినీ వర్గాల్లో అయితే ఆదిపురుష్ మాసివ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం పెద్ద ఎత్తున హాట్ టాపిక్ నడుస్తుంది. ఈ జూన్ 6న అత్యంత ఘనంగా తిరుపతిలో నిర్వహించనున్న ఈ ఈవెంట్ కి మేకర్స్ కోట్లలో ఖర్చు పెడుతున్నారట. ఉహించని లెవెల్ ఎలిమెంట్స్ ఆడియెన్స్ ని ఈ ఈవెంట్ నుంచి థ్రిల్ చేయనున్నాయని కూడా తెలుస్తుంది. అలాగే గతంలో ఏ ప్రీ రిలీజ్ కి కూడా చేయని సరికొత్త ప్లానింగ్ లను అయితే టీం ఇప్పుడు పరిశీలిస్తున్నారట. గతంలో ప్రభాస్ నుంచి బాహుబలి, సాహో సహా రాధే శ్యామ్ చిత్రాలకి చాలా యూనిక్ అండ్ గ్రాండియర్ ఈవెంట్స్ చూసాము వీటికి మించే ఆదిపురుష్ ప్రీ రిలీజ్ ఇపుడు ఉండబోతుంది అని ఆదిపురుష్ ఈవెంట్ కోసమే సర్వత్రా హాట్ టాపిక్ నడుస్తుంది.

## మేమ్ ఫేమస్.. టార్గెట్ ఫినిష్




సాధారణంగా ఒక సినిమా ప్రేక్షకుల కు చేరువ కావాలంటే ప్రమోషన్స్ చాలా కీలకం. ఇవి ఎంత ఎక్కువగా ఉంటే అంత ఆ చిత్రానికి కలిసి వస్తుంది. దీనికి సరైన ఉదాహరణగా చెప్పుకోవాల్సిన మూవీనే 'మేమ్ ఫేమస్'. ఈ సినిమా కు ముందు యూనిట్ చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. అందుకే ఈ ఫిల్మ్ రిలీజ్ కు ముందే భారీ స్థాయిలో అంచనాలను ఏర్పరచుకుందని చెప్పాలి.సుమంత్ ప్రభాస్ హీరో గా నటించి తెరకెక్కించిన చిత్రమే 'మేమ్ ఫేమస్'. చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ బ్యానర్ పై అనురాగ్ రెడ్డి శరత్ చంద్రు మనోహరన్లు ఈ మూవీని నిర్మించారు. ఎన్నో అంచనాల నడుమ ఈ చిత్రం మే 26వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ అనుకున్నట్లుగా కాకుండా దీని కి ఆరంభంలోనే మిక్స్ టాక్ వచ్చింది. రివ్యూలు కూడా అలాగే వచ్చాయి.ఆరంభం నుంచే మిక్స్ టాక్ ను దక్కించుకున్న 'మేమ్ ఫేమస్' మూవీ అంతగా రాణించదని అంతా అనుకున్నారు. అందుకు తగ్గట్లుగానే దీనికి ఓపెనింగ్ డేన వసూళు పెద్దగా రాలేదు. దీంతో ఇది టార్గెట్ ను చేరే అవకాశం లేదని ట్రేడ్ విశ్లేషకులు అంచనాలు వేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ చిత్రం మిక్స్ టాక్తో సైతం మంచి వసూళ్లను రాబట్టి సత్తా చాటుకుంది.తక్కువ బిజినెస్ తోనే రిలీజ్ అయిన 'మేమ్ ఫేమస్' మూవీకి తెలుగు రాష్ట్రాల్లో టాక్తో సంబంధం లేకుండానే వసూళ్లు వచ్చాయి. ఇలా 6 రోజుల్లో ఈ సినిమా నైజాం ఏరియాలో రూ. 2.10 కోట్లు గ్రాస్ ఆంధ్రా సీడెడ్లో రూ. 1.41 కోట్లు మిగిలిన అన్ని ప్రాంతాల్లో కలిపి రూ. 1.08 కోట్లు రాబట్టింది. మొత్తంగా ఈ చిత్రం ఆరు రోజుల్లో రూ. 4.59 కోట్లు గ్రాస్ రూ. 2.23 కోట్లు షేర్ కలెక్ట్ చేసింది.రిలీజ్ కు ముందు మంచి హైప్ క్రియేట్ చేసుకున్న 'మేమ్ ఫేమస్' మూవీకి ఓవరాల్గా రూ. 2 కోట్లు బిజినెస్ జరిగింది. దీంతో రూ. 2.20 కోట్లు షేర్ వసూలు చేస్తేనే ఇది హిట్ అవుతుందని ట్రేడ్ వర్గాలు తెలిపాయి. ఇక ఈ చిత్రం ఈ టార్గెట్ ను ఆరు రోజుల్లోనే చేరుకుని క్లీన్ హిట్గా నిలిచింది. దీంతో 2023లో టాలీవుడ్లో హిట్టైన 13వ సినిమాగా ఇది నిలిచింది. దీని పై చిత్ర యూనిట్ ఖుషీగా ఉంది.

## బెల్లంకొండ బ్రదర్స్ మధ్య వ్యూహాలేం లేవు!



నిర్మాత బెల్లంకొండ సురేష్ వారసులుగా ఎంట్రీ ఇచ్చిన సాయి శ్రీనివాస్..గణేష్ సుపరిచితమే. తనయుల సక్సెస్ కోసం తండ్రి ఎంతో ఆరాటపడుతున్నాడు. ఇద్దర్నీ స్టార్ హీరోల గా చూసుకోవాలన్నది ఆ తండ్రి డ్రీమ్. సాయి శ్రీనివాస్ తో 'ధూమ్' లాంటి సినిమా...చిన్న కుమారుడిని రొమాంటిక్ స్టార్ గా ఆవిష్కరిం చాలన్నది ఆయన ప్లాన్. ఎప్పటికైనా తనయులిద్దర్ని పాన్ ఇండియా స్టార్లుగా ప్రేక్షకులు మెచ్చుకోవాల న్నది ఆ తండ్రి ఆరాటం. బ్యాకెండ్ లో ఉన్న తండ్రి తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.అవకాశాల పరంగా ఖాళీ లేకుండా సినిమాలు చేస్తున్నారంటే? ఆయనే కారణం. ఇప్పుడిప్పుడే పరిశ్రమలో సొంత ఐడెంటిటీ ని క్రియేట్ చేసుకుంటారు. ఎవరికి వారు ఎదిగే ప్రయత్నం చేస్తున్నారు. తండ్రి ఇమేజ్ నుంచి బయటకొచ్చి అవకాశాలందుకోవడానికి తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. త్వరలో 'నేను స్టూడెంట్ ని సార్' అంటూ గణేష్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు గణేష్. ఈ నేపథ్యంలో అన్నదమ్ముల కెరీర్ గురించి ఆ సక్తికర వ్యాఖ్యలు చేసారు.'మంచి నటుడిగా నన్ను నేను నిరూపించుకోవాలి. దర్శకనిర్మాతల్లో నా పైన ప్రత్యేకమైన నమ్మకాన్ని సృష్టించుకోవాలి. అందుకే మొదటి పది సినిమాల్ని పది భిన్నమైన కథలతో చేయాలనుకుంటున్నా. అందులో భాగంగానే నా నుంచి సినిమాలన్నీ వస్తాయి. 'నేను స్టూడెంట్ ని సార్' అన్నది అలా సెట్ చేసిన ప్రాజెక్ట్. కొత్త తరం థ్రిల్లర్ సినిమా ఇది. ఇక ఇంట్లో సినిమాలకు సంబంధించి ఎలాంటి చర్చలు జరగవు. మా అన్న ఒకలాంటి సినిమాలు చేస్తుంటే.. నేను అందుకు భిన్నమైనా సినిమాలే చేయాలనేమీ లేదు.అలాంటి వ్యూహాలు కూడా మా దగ్గర లేవు. ఎవరికి నచ్చిన కథలు..ఎవరి ప్లానింగ్ ప్రకారం వాళ్ల చేసుకుంటూ వెళ్లడమే. నా వరకూ రకరకాల జోనర్లు చేయాలన్నది ఆలోచన.' స్వాతిముత్యం 'ఆశించిన ఫలితాలు సాధించనప్పటికీ మంచి సినిమా చేసానని ఇప్పటికీ మెచ్చుకుంటున్నారు. నేను స్టూడెంట్ ని సార్ తర్వాత క్రైమ్ కామెడీ జానర్లో ఓ సినిమా చేస్తున్నా' అని అన్నారు.




## టర్కీలో విజయ్ దేవరకొండ తో సమంత



యువ నటుడు విజయ్ దేవరకొండ తో సమంత రూత్ ప్రభు ప్రస్తుతం కలిసి నటిస్తోన్న మూవీ ఖుషి. శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ లవ్ స్టోరీ మూవీ పై మొదటి నుండి విజయ్, సమంత ఫ్యాన్స్ తో పాటు ఆడియన్స్ లో కూడా మంచి అంచనాలు ఉన్నాయి. హేషం అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ నుండి ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ సాంగ్ నా రోజా నువ్వే అందరినీ ఆకట్టుకుని మంచి స్పందన రాబట్టింది.త్వరలో ఈ మూవీ నుండి సెకండ్ సాంగ్ ని రిలీజ్ చేయడానికి యూనిట్ సిద్ధం అవుతోంది. తాజాగా ఖుషి షూటింగ్ టర్కీ లో జరుగుతుండగా అక్కడి ఒక హోటల్ లో విజయ్ తో కలిసి సరదాగా దిగిన ఒక పిక్ ని కొద్దిసేపటి క్రితం తన ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసారు సమంత. తన బెస్ట్, వరస్ట్, హై, లోస్ చూశానని తన వంటి ఫ్రెండ్స్ ఎప్పటికీ ఉండిపోతారని విజయ్ ని ఉద్దేశించి పిక్ తో పాటు సమంత పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989